

# సూర్య

సేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 10 ఆగస్టు 2025

పేజీలు 12

# అవినీతి మేడంపై ఎక్సైజ్ అధికారుల సీరియస్

సూర్య ఎఫెక్ట్

**మెమో, ఎంక్వయిరీలు**

**బుక్కరాయసముద్రం ఎక్సైజ్ మేడం అవినీతి లీలలు 2**

**నెల నెల రూ.10 లక్షల మామూళ్లతో పాటు అదనంగా ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు అమ్ముకోవాలని మరో రూ.14 లక్షలు స్వాహా..**

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఎక్సైజ్ సీఐ అవినీతి పై సూర్య దినపత్రికలో ప్రచురణ నేపథ్యంలో ఎక్సైజ్ రాష్ట్ర స్థాయి అధికారులు అనంతపురం ఎక్సైజ్ సిఐ పై ఎంక్వయిరీ వేశారు సీఐ మేడం అవినీతి అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేశారు మెమోలు జారీ చేశారు పూర్తి స్థాయిలో అవినీతి అక్రమాలు జరుపుతున్నారని నిర్ధారణ కావడంతో జిల్లా స్థాయి అధికారులతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎంక్వేరీ వేసి సస్పెండ్ లేదా బదిలీ చేయనున్నట్టు సమాచారం.

## ఎక్సైజ్ సీఐ మేడం అవినీతి అక్రమాలు తీవ్రస్థాయి

బుక్కరాయసముద్రం పరిధిలో ఉన్న వైన్ షాపులలో ఎమ్మెల్యేకి మామూలు ఇవ్వాలంటే వైన్ షాపుల వారు ఎంఆర్పి కంటే ఎక్కువ ధరలకు అమ్ముకోవాలని, నెల, నెల, ఎమ్మెల్యేకి లక్ష రూపాయలు ఇవ్వాలని, నా మాటే శాసనం అని ఆదేశాలు జారీ చేసింది ఎక్సైజ్ సీఐ మేడం.గత, ఆరు నెలలుగా ప్రతినెల 14 లక్షలు అన్ని షాపుల నుంచి అదనంగా వసూలు చేస్తూ ఎమ్మెల్యే కి సగం మాత్రమే ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. ప్రతినెల ముక్కు పిండి వసూలు చేస్తున్న ఎక్సైజ్ సీఐ మేడం రికమండేషన్లు తో నా జోలికి ఎవరైనా వస్తే తాటతీస్తానని హెచ్చరికలు జారీచేస్తుంది, ఎక్సైజ్ మేడం . తనకు ట్రాన్స్ఫర్ వచ్చినా ఎమ్మెల్యే , ప్రమేయంతో మళ్ళీ ఇక్కడే పోస్టింగ్ చేస్తున్నానని. తన కెపాసిటీ గురించి అందరికీ తెలిసినట్టే కదా అని ఎద్దేవా చేస్తూ అందరినీ భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంది. సూర్య దినపత్రికలో వచ్చిన కథనాలను చూసి , తన కింద పనిచేసే వారు ఎవరైనా తాను చెప్పినట్టు వింటే ఉంటారని లేకపోతే బదిలీ తప్పదని ఆదేశాలు




మిగతా 2లో

# అకాల వర్షాలతో భారీ నష్టం



**– టమాటో, అరటి పంటలు భారీగా నష్టం**

**– అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి, నష్టపోయిన రైతులు**

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అకాల వర్షాలు కురవడంతో కంబదూరు మండల పరిధిలోని రాంపురం గ్రామంలో దాదాపుగా పలు రైతులు వేసుకున్న పంటలు నేలమట్టం కావడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాలలో రైతులు వేసుకున్న పంట నేలమట్టం కావడంతో రైతులు కన్నీరు మున్నూరు అయ్యారు. మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ అనే యువరైతు దాదాపుగా నాలుగు లక్షలు పెట్టుబడి పెట్టి, టమాటో అరటి తన పంట కాల వర్షానికి నేలమట్ట కావడంతో స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు, అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాలకు తన పంట నేలమట్టం కావడం తో ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యేకు యువరైతు మనోజ్ విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నరసింహస్వామి వారి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పల్లకి పై కొలువు దీర్చారు. తదుపరి సతీసమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదర్శనలు జరిపారు. తదనంతరం భక్తుల దర్శనార్థం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనా ర్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, నరసింహులు, ప్రకాష్ భక్తులు పాల్గొన్నారు.



# మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్..

**– 100 రోజుల్లో రికార్డు స్థాయి హంద్రీనీవా కాలువ వెడల్పు పూర్తి**

**– ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు..**

**కూడేరు మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు రాజేష్ శనివారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను ఆయన స్వగృహమునందు కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజకవర్గం లో ప్రత్యక్షంగా ఎన్నో ప్రజల అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు స్పందించి ప్రజల సమస్యలు అయితేనేమి ప్రభుత్వ కూటిమి పరిపాలన సంక్షేమ పథకాలను ఎన్నో కష్టాలు ఉన్న అమలు చేస్తున్నారని. ఈ అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి పయ్యావుల కేశవకే దక్కుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రికార్డు స్థాయిలో హంద్రీనీవా కాలువల వెడల్పు 100 రోజుల్లో పూర్తిచేసి నీటిని విడుదల చేయడం ఎంతో శ్రమ కోర్చి అందేనీవా కాలువ పనులు పూర్తి చేయడం అది ఒక్క పయ్యావుల కేశవకే సాధ్యమవుతుందని అన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక శాఖామంత్రి అయిన ఉరవకొండ నియోజకవర్గం లో ఒక కూలిగానే ఆయన



దృష్టికి వచ్చిన పనులను వెంటనే స్పందించి అమలు చేయడం మంత్రి కేశవ కే సాధ్యమవుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో గ్రామీణ ప్రాంతాలకు రహదారులైతేనేమి, గ్రామాలలో సిసి రోడ్లు అయితేనేమి, అలాగే రైతులకు

మిగతా 2లో

# అనంతలో అన్నా క్యాంటీన్ వద్ద దారుణం

## సరైన సమాధానం చెప్పలేదని వ్యక్తి దారుణ హత్య



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఆవేశం అనర్థాలకు దారి తీస్తుంది కోపం తారాస్థాయి చేరినప్పుడు సముదాయించుకోవాలి కానీ ఆవేశ పెడితే జీవితాంతం బాధపడాలి అడ్రస్ అడిగినందుకు సమాధానం చెప్పలేదని ముఖం మీద చాతి మీద పిడు గుద్దులు గుద్దడంతో అక్కడికక్కడే చనిపోయాడు నిరుపేద. ఆవేశంలో చేయి చేసుకున్న పాపానికి తన ఆవేశం కటకటాల వెనక్కి వెళ్లేలా చేసింది. ఈ సంఘటన అనంతపురం నగరంలోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే నిన్నటి దినం ఇంటి నుంచి బయటికి వచ్చిన చిన్న వెంకట రాముడు(50) ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ వద్ద నిలుచునున్నాడు అక్కడికి వచ్చిన రామాంజి( 33) ఓయి,,,,నాకు తెలిసిన వాళ్ళు ఎవరైనా వచ్చారా అంటూ వ్యంగంగా వెంకట రాముడిని, అడుగగా మర్యాద లేకుండా , వయసులో పెద్ద చిన్న లేకుండా మాట్లాడరాదని హితవు తెలిపాడు వెంకటరాముడు .దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన రామాంజి వెంకట రాముడు ముఖంపై ఛాతిపై పిడు గుద్దులు గుద్దాడు, దీంతో తీవ్రంగా గాయాల తో వెంకట రాముడు ఇంటికి వెళ్లి తన భార్య పిల్లలకు తన ఆవేదన చెప్పుకున్నాడు కొంతసేపటికి ప్రాణాల్ని వదిలాడు, తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన వెంకట రాముడు భార్య పిల్లలు , అన్నా క్యాంటీన్ వద్ద రామాంజి కోసం అనంతరం ఆవేదన వ్యక్తం చేస్తూ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ శాంతి లాల్ ఆధ్వర్యంలో నిందితుడు రామాంజి ని, పూర్తిస్థాయిలో టీములుగా ఏర్పడి సిసి పుటేజీలు తీసి 24 గంటల్లోనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని ఓబుళాచారి రోడ్డులో ఉన్న సరస్వతి శిశుమందిరంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిశుమందిరం అధ్యక్షులు పొరాళు ధనార్జున ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అధ్యాపకులు, వేడుకులకు హాజరైన వక్తలు రాఖీ పౌర్ణమి విశిష్టత గురించి వివరించారు. నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనమిద్దరం దేశానికి రక్ష అంటూ విద్యార్థినులు తోటి విద్యార్థులకు రక్షాబంధన్ గావించారు. ఆనంతరం పట్టణంలోని లక్ష్మీబజార్, వినాయకసర్కిల్ లో ఉన్న వ్యాపారులకు, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయల్లోని అధికారులు, సిబ్బందికి విద్యార్థినులు రాఖీ కట్టారు. ఈ వేడుకల్లో రిటైర్డ్ ఎంఈఓ రామాంజినేయులు, పాఠశాల సమితి కార్యదర్శి సోమానీలకంఠ, రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, ఆచార్యులు చంద్రకళ, కించమహాదేవి, అనసూయ, శృతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయి ట్రస్ట్ ద్వారా నేత్ర దానం



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం సాయి నగర్ 3వ క్రాస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి విశ్రాంత ఆచార్యులు కీ.శే పద్మనాభయ్య సతీమణి శ్రీమతి నర్మదమ్మ (82 సం.) స్వల్ప అస్వస్థత తో సవేరా ఆసుపత్రి నందు నిన్నటి మధ్యాహ్నం చేరగా నిన్న మధ్యరాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న సాయి ట్రస్ట్ బృందం వారి నిన్న మధ్య రాత్రి ఆమె కుమారులు కుమార్ , కిషోర్ లకు నేత్రదానం పై అవగాహన కలిగించి అంగీకార పత్రాల్లో సంతకం తీసుకున్నారు. అనంతరం ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రికి చెందినటువంటి ఆప్తమాలిక్ అసిస్టెంట్ %బ%.ప్రసాద్ ఆమె యొక్క రెండు నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. ఈమె నేత్రదానం తో మరో ఇద్దరికి కంటి చూపు కలిగించగలిగామని వారి కుటుంబ సభ్యులకు సాయి ట్రస్ట్ తరుపున కృత్ఞతలు తెలియజేస్తూ ప్రశంసా పత్రం అందజేశారు .ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రానికి విరాళం

లేపాక్షి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వీరభద్ర ఆలయ సమీ పంలో ఉన్న అన్నదాన సత్రానికి లేపాక్షి సడ్లపల్లి గ్రామానికి చెందిన హిందూపురం రియల్ ఎస్టేట్ అసో సియేషన్ ప్రెసిడెంట్ ఎస్ అంజన్ రెడ్డి 10,116 రూపాయలు విరాళం అన్నదాన కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్

# అవినీతి మేడంపై ఎక్సైజ్ అధికారుల సీరియస్

**మొదటి పేజీ తరువాయి**

జారీ చేశారు. ఈ మేడం కి భయపడి చాలామంది, వైన్ షాపుల వద్దకు ఎక్సైజ్ పోలీసులు నెల మామూలు వసూలు చేసేందుకు వెళ్లాలంటే వెనకంజ వేస్తున్నారు. మేడం మాట వినకపోతే ఒక ఇబ్బంది వినకపోతే మరొక ఇబ్బంది దీంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న కింది స్థాయి ఉద్యోగులు. చాలామంది సిక్లీవ్, తో వెళ్తున్న పరిస్థితి.అవినీతి ఆస్తుల వివరాలు అవినీతి కుంభకోణాలు, కల్లు దుకాణదారులు తయారీదారుల విక్రయాలు, తన సొంత మనుషుల ఉద్యోగులు కథనాలు మరోసంచికలో..

# మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన

# బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్..

**మొదటి పేజీ తరువాయి**

గోకులం షెడ్లు. ప్రతి నెల1వ తేదీ పెన్షన్లు మంజూరు చేయడం. ఇలా చెప్పుకుంటూ పోతే ఆర్థిక శాఖ మంత్రి వెంటనే స్పందించడం ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. అలాగే మంత్రి కేశవ దృష్టికి పలు సమస్యలను తీసుకుని వెళ్లడం జరిగింది. హంద్రీనీవా కాలువ ద్వారా, కూడేరు మండలంలోని కూడేరు ఓలేకుంట, ముద్దలాపురం, ఇప్పేరు, అరవకూరు, పొడి చెరువు, చెరువులకు నీరును వదిలేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని కోరినట్లు అయిన తెలియజేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ వాటిపై స్పందించి. వెంటనే అవకాశం ఉన్న ప్రతి చెరువుకు నీటిని వదిలేలా ప్రయత్నం చేస్తానని. ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఏవైనా సమస్యలు మీ దృష్టికి వస్తే. నాకు తెలియజేయాలని ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుకొండ రాజేష్ కుసూచించినట్లు తెలిపారని ఆయన అన్నారు. తెదేపా. బిజెపి. జనసేన, పార్టీలను విడదీయాలని కొన్ని రాజకీయ పార్టీ దుష్టశక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని. వారి చేసే ప్రయత్నాలు నెరవేరబోవని. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శాశ్వతంగా 20 సంవత్సరాల పాటు అధికారం చేపడుతుందని అయిన జోస్యం చెప్పారు.

# ఆంజనేయస్వామి నామస్మరణతో మార్మోగిన పాలపాటి దిన్నె

**– తరలివచ్చిన భక్తులు**

నల్లచెరువు, మేజర్ న్యూస్ :శ్రావణమాసం వారోత్స వాలను పురస్కరిం చుకొని మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో ఉత్స వాలు అత్యంత వైభవంగా సాగుతు న్నాయి. మూడవ శనివారం కావడంతో కదిరి ప్రాంతంతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు స్వామివారి దర్శనా నికి విశేషంగా తరలివచ్చారు. స్వామివారి ఆలయం భక్తుల ఆంజనేయ స్వామి నామస్మరణ చేస్తూ దర్శించు కోవడం జరిగింది. ఆలయ అర్చకులు ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పుష్ప అలం కరణ, ఆలయ శుద్ధి అర్చనలు అభిషేకాలు ఆకు పూజ, ఉత్సవ విగ్రహ ప్రదక్షణలతోపాటు ధూప దీప నైవిద్యాలను స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కన్వీనర్ రాజశేఖర్ బాబు పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాలనుండి భక్తాదులు విచ్చేసి స్వామివారిని దర్శిం చుకున్నారు. కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, ఎస్సై మక్బుల్ భాష, మల్లికార్జున నాయు డు, కదిరి ఆర్టీసీ అధికారులు, బ్యాంకు



అధికారులు ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారి ప్రసా దాలు స్వీకరిం చారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళాలు సమర్పిం చారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాలపాటి దిన్నికి విచ్చేయడంతో ఆలయ ప్రాంగణాలు శ్రీరామ, ఆంజనేయ స్వామి నామస్మర ణతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరి సాయి. భక్తాదులకు ఏటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఆలయ ఈవో మురళీకృష్ణ సిబ్బందిని అప్రమత్తం చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వ హించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

# విజయవంతం చేద్దాం

**– పిలుపునిచ్చిన బిజెపి నాయకులు**



తాడిపత్రి, మేజర్ న్యూస్:హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేద్దామని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కోసం పట్టణంలో బిజెపి నాయకులు శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు పట్టణంలో జరగబోయే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని నిశ్చయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఘర్ తిరంగా తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ దుద్దకుంట వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర లీగల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్చార్జ్ చెవ్వ రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు సింగిరి లక్ష్మీనారాయణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై రామాంజనేయులు గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ చేనేత సెల్ కన్వీనర్ పి నారాయణస్వామి తాడిపత్రి పట్టణ పట్టణ అధ్యక్షుడు కృష్ణ మోహన్ రాజు తాడిపత్రి పట్టణ ప్రధాన కార్యదర్శి జూటూరు ఓబిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వై వీరభద్రుడు మైనార్టీ రూలర్ అధ్యక్షుడు జమాల్,తాడిపత్రి రూరల్ మాజీ అధ్యక్షుడు రాంబాబు,వంశీ చంద్ర జిల్లా ప్రోగ్రాం కన్వీనర్ చెన్నా రంగనాయకులు, ఈశ్వరయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయానికి విరాళాలు సేకరణ

హిందూపురం మేజర్ న్యూస్:– మున్సిపల్ పరిధిలోని సడ్లపల్లి గ్రామంలో దాతల సహకారంతో అతి పురాతనమైన అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మిస్తున్న దేవాలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి మూల విరాట్ విగ్రహ కోసం శనివారం ఇంటింటా విరాళాలు సేకరించారు. ఆలయ కమిటీ సభ్యులు సడ్లపల్లి గ్రామం తో పాటు ఎన్. టి. ఆర్. కాలనీ, టీచర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డు తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఆంజనేయస్వామి మూల విరాట్ విగ్రహ ఏర్పాటుకు విరాళాలు సేకరించారు.



## సామూహిక సత్యనారాయణ వ్రతం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ విఘ్నేశ్వర దేవాలయం నందు శనివారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో పురోహితులు రాంబాబు చేతులమీదుగా మహిళా భక్తులు పాల్గొని సత్యనారాయణ స్వామికి పూజలు చేస్తూ వ్రత కల్పన మంత్రాలను ఉచ్చరిస్తూ సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అనంతరం మంగళ హారతి నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించారు. పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు దాతలు పద్మ గోవింద భార్య అలివేలమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పాల్గొని రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించారు.



## అదుపుతప్పి కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టిన బొలెరో

**త్రుటిలో తప్పిన ప్రమాదం**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హనిమి రెడ్డిపల్లి గ్రామం వద్ద అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో కరెంటు స్తంభం విరిగి బ్యానెట్ మీద పడడంతో పెద్ద ప్రమాదమే తప్పింది తెలిసిన వివరాల మేరకు అనంతపురం నుంచి కళ్యాణదుర్గం కి ఖాళీ టమేటా బాక్సులతో వెళ్తున్న బొలెరో (గుబనపల్లి గ్రామానికి చెందిన ఏపీ 02 టిసి 0313 నంబర్ గల) హనుమ రెడ్డిపల్లి గ్రామ సమీపంలో అది తప్పి విద్యుత్ స్తంభం ఢీకొనిందని అందులో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని తెలిపారు. కరెంట్ స్తంభం విరిగి బ్యానెట్ పై పడి బొలెరో దెబ్బతినిందని తెలిపారు.



## బెలుగుప్పలో రక్షా బంధన్ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో ఆనందంగా, ఉత్సాహంగా శనివారం రక్షాబంధన్ జరుపుకున్నారు. ఈ కార్యక్రమములో నేను నీకు రక్షా, నీవు నాకు రక్షా, మనమంతా ఈ దేశానికి, సనాతన ధర్మానికి రక్షా అంటూ అక్కలు చెల్లెళ్లు అన్నలకు తమ్ములకు, రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. అక్కా తమ్ముళ్ళ, అన్నా చెల్లెలు అనురాగానికి, అభిమానానికి ప్రతీక అని, కుటుంబ వ్యవస్థ పటిష్టతకు మన పెద్దలు ఏర్పాటుచేసిన పర్వదినమని రాఖి అని, రాఖీ అనేది కేవలం ఒక దారమే కాదు. అది రక్షణ, ప్రేమ, విశ్వాసం అనే బంధానికి ప్రతీకని, మనం ఎవరికైనా రాఖీ కడితే, ఆ బంధం జీవితాంతం మనల్ని కాపాడుతుంది.



## విద్యార్థుల హక్కులు, ప్రజాస్వామ్య సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఘనంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థుల హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అలుపెరగని పోరాటం చేస్తున్నట్లు ఏఐఎస్ఎ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ 35వ ఆవిర్భావ దినోత్సవాన్ని అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమేష్ విద్యార్థి నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. ఏఐఎస్ఎ ఒక విప్లవాత్మక విద్యార్థి ఉద్యమమని, ఇది ఒక నూతన భారతదేశం, ఒక నూతన ప్రపంచం అనే నినాదంతో ఆవిర్భవించినట్టు తెలిపారు. 1990 ఆగస్టు 9వ తేదీ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ స్థాపించినట్లు వెంబడించారు. ఏఐఎస్ ఏ మొదటి వ్యవస్థాపక దినోత్సవం ఆగస్టు 9న క్రాంతి దివస్, అలహాబాద్ లో జరిగినట్లు తెలిపారు. ఇప్పటివరకు 11 మహాసభలను విజయవంతంగా జరుపుకోవడం తమ పోరాటానికి దక్కిన ఫలితమేనని తెలిపారు. తొలి నుంచి ఫీజుల పెంపు వ్యతిరేకించడం, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా విధానాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటాలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు హరి నాయక్, వినయ్, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్, సహాయ కార్యదర్శి మంజునాథ్, సభ్యులు విజయ్, వంశీ, సూరి, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సమస్యల కోసం నిరంతర పోరాటం

**ఆదివాసి ప్రతినిధి సాకే పురుషోత్తంకు ఘన సత్కారం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్వదేశీయులకు సంబంధించి ఎటువంటి కలుషితం లేనివారు ఇంకా భారతీయులు ఉన్నారంటే వారే గిరిజనులని జిల్లా రెవెన్యూ అధికారి మలోల అన్నారు. శనివారం అనంతపురం గిరిజన భవన్ లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరవకొండకు చెందిన ఆదివాసీ ప్రతినిధి సాకే పురుషోత్తమ్ ను జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి శ్రీనివాస్ శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. గిరిజనుల అభివృద్ధి కోసం సాకే పురుషోత్తం నిరంతరం పోరాడుతున్నట్లు గుర్తు చేశారు. ఆదివాసీల సంక్షేమమే లక్ష్యంగా, గిరిజన సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు కొనియాడారు. ఈ సమావేశంలో జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్ నాయక్, ఎరుకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే చిరంజీవి, బంజారా సంఘం జాతీయ నాయకులు మహేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ అనుబంధ కమిటీల నియామకంపై సమావేశం



**అమరాపురం మేజర్ న్యూస్** మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ నియామకం కోసం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ ,మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, అమరాపురం జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలు కోసం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జడ్పిటిసిలు ఎంపీపీ సర్పంచులు, మాజీ సర్పంచులు, సింగల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు విరుపాక్షి, శేఖర్ లు, చెరువు అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు యూనిట్ బూత్ ఇన్చార్జులు అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అనుబంధ కమిటీ లో నియమకం కోసం అభిప్రాయాలు స్వీకరించారు. పేర్లు ఇచ్చిన నాయకుల వివరాలను ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు తెలియజేసి తుది జాబితా ప్రకటిస్తామని మండల కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్ల మారంపల్లి రామచంద్రప్ప, టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, కుమార్ స్వామి, మాజీ సర్పంచులు నిద్రగట్ట హనుమంతరాయ, బసవన్నపల్లి పరమేశ్వరప్ప, డీలర్ సంఘం మండల అధ్యక్షుడు బంగారు పాల్యం తిప్పే స్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతరాయ, టెంపుల్ చైర్మన్ కరే గౌడ, విరుప సముద్రం కృష్ణమూర్తి, శివరాం ప్రభాకర్, పాండురంగప్ప, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, పంచాయతీ టిడిపి కన్వీనర్ ఎంజారప్ప, చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా పాత్రికేయుడి
## కూతురు వివాహం

**- హాజరైన పలువురు ప్రముఖులు**

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు వీర శేఖర్ రెడ్డి కుమార్తె వివాహం నంద్యాల జిల్లా చాబోలు గ్రామం లోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు పలువురు రాజకీయ నాయకులు నూతన వధూవరులు హారిక రెడ్డి ప్రశాంత్ రెడ్డి లను ఆశీర్వదిచారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడాల శశికలారెడ్డి, తాడిపత్రి రూపాయి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పేరం ప్రతాపరెడ్డి, కంచం రామ్మోహన్ రెడ్డి, సూర్య స్కూల్ బాబయ్య , కాటసాని తిరుపాల్రెడ్డి, యాగంటిపల్లి బ్రహ్మానంద రెడ్డి , వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి పామిరెడ్డి మహేశ్వర్ రెడ్డి. యూనియన్ బ్యాంక్ కర్నూల్ రీజినల్ మేనేజర్ ఎదుభుషన్ రెడ్డి, తాడిపత్రి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అజయ్ కుమార్ రెడ్డి, విరపురం అనిల్, ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ బండి వెంకటేశ్వర్ రెడ్డి. ఎర్రగుంటపల్లి ట్రాక్టర్ కిషోర్ రెడ్డి,పుట్లూరు చింతపల్లి రామకృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్ రామలక్ష్మి రెడ్డి, తదితర రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.



## వైసిపి దళితుల వ్యతిరేక పార్టీ దళితులకు జగన్ క్షమాపణ చెప్పాలి..

**- మాల కోపరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ డిమాండ్**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైంది అని మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమలమ్మ తన కార్యాలయంలో విలేకరుల సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు దళితులపై హింస, దౌర్జన్యం, అక్రమ కేసులు నడిపారు. ఇప్పుడు అధికారంలో లేనప్పటికీ అదే తీరు, అదే హింస కొనసాగిస్తున్నారు అన్నారు.పల్నాడులో దళిత వృద్ధుడు సింగయ్య తలను నిమ్మకాయ నలిపినట్లు తన కారు టైరు కింద నలిపి పొట్టనపెట్టుకున్నారుఅన్నారు. ఇదే ధోరణి నిన్న తిరుపతిలో మళ్లీ బయటపడింది. భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు అనిల్ రెడ్డి, దినేష్ రెడ్డి మరో వ్యక్తి ముగ్గురు కలిసి ఒక దళిత యువకుడిని ఒక గదిలో బంధించి క్రూరంగా దాడి చేశారు. ఇవి మొత్తం దళిత సమాజాన్ని అవమానపరచే, భయపెట్టే ప్రయత్నాలే అన్నారు.తప్పు చేస్తే కొట్టడానికి, తప్ప తాగి కొట్టడానికి తేడా ప్రజలకు తెలుసు... వైసీపీ ఈ బొంకు రాజకీయాలు మానుకుంటే మంచిది అన్నారు.దళిత హక్కులు, భద్రత, గౌరవం పట్ల వైసీపీ పార్టీకి గౌరవం లేదని, ప్రజాస్వామ్యం పేరుతో క్రూర రాజకీయాలు చేస్తున్నారని ప్రజలందరికీ అర్థమైందిఅన్నారు.

జగన్మోహన్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి అని ఆమె డిమాండ్ చేశారు. నిజంగా దళితులపై జగన్ చిత్తశుద్ధి ఉంటే దళితులపై దాడులు చేసిన ఆ పార్టీ నేతలను, రౌడీలను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలి.ప్రజాస్వామ్యంలో చట్టం అందరికీ సమానం అని దళితులపై, బలహీన వర్గాలపై హింసా చర్యలు చేస్తే లేదా భయపెట్టే ప్రయత్నం చేస్తే, అలాంటి వారిని క్షమించే ప్రశ్నే లేదు అని హెచ్చరించారు. నేరస్తులు ఎవరైనా కావచ్చు, రాజకీయ నాయకులైనా, వారి అనుచరులైనా శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సంరక్షణకు కూటమి ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుంటుంది తెలిపారు.




## మురడి అంజన్నకు పోటెత్తిన భక్తజనం

### శ్రావణమాస శనివారం సందర్భంగా క్యూ లైన్‌లో బారులు తీరిన భక్తులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : శ్రావణమాస మూడో శనివారం సందర్భంగా హీరేహాళ్ మండలంలోని మురడి ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు బారులు తీరారు.. స్వామివారికి ఉదయం కర్ణాటక,ఆంధ్ర, పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు క్యూ లైన్ లో అంజన్న దర్శనానికి బారులు తీరారు.. స్వామివారికి ఉదయం నుంచి ఆలయంలో సుప్రభాత సేవతో మొదలుకుని కుంకుమార్చన, ఆకు పూజ, వెండి కవచలంకరణ, మహా పుష్పాలంకరణ, మహా నివేదన, మహా మంగళహారతి , తదితర ప్రత్యేక విశేషమైనటు వంటి పూజలు నిర్వహించినట్లు ఆలయ దేవాదాయ శాఖ అధికారి ఈఓ కే. నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్య మండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు నమో అంజన్న అంజన్న అంటూ నామస్మరాలతో దద్దరిల్లింది ఆలయం .. ఎటువంటి అవాంఛనీయ ఘటన లు జరగకుండా ఉదయం నుంచి రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి , పోలీసులు హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులు, గంగన్న, పోలీసులు కృష్ణారెడ్డి, నాగరాజు, రామాంజనేయులు బందోబస్తు నిర్వహించారు.

## కమనీయం రంగనాథుని కళ్యాణం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని జక్కలచేరువు గ్రామంలో శనివారం శ్రీదేవి భూదేవి రంగనాధ స్వామి కళ్యాణోత్సవం కనులపండుగగా జరిగింది. రంగనాధ స్వామి అలయ అవరణలో దేవాదాయ శాఖ ఆధికారి శోభ రాణి ఆధ్వర్యంలో ఈ కళ్యాణో త్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరిగే కళ్యాణోత్సం సందర్భంగా అర్చకులు సతీష్ స్వామి వేకువజామున రంగనాధ స్వామి ఉత్సవ విగ్రహాలను కళ్యాణ మంటపంలో అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీదేవి భూదేవి సమేత రంగనాధ స్వామి కళ్యాణం వైభవంగా జరిపారు. ఈ కళ్యాణానికి చూసేందుకు గ్రామస్తులతో పాటు చూట్టు ప్రక్కల ప్రాంతాల్లో నుండి భారీగా విచ్చేసి స్వామి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని పల్లకిలో ఊరేగింపు చేశారు. విచ్చేసిన భక్తాదులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, సింగల్ విండో అద్యక్షుడు శివశంకర్, సంజీవతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలను పాటించండి

### – మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో బాపూజీ నగర్ పరిగి బస్టాండ్ వద్ద జరుగుతున్న నూతన రోడ్డు పనులను మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఈ రోడ్డు పనులు మరో నాలుగు రోజులలో పూర్తి చేస్తామని, ఇంకా మరిన్ని రోడ్లు రూ.92.5 కోట్లలో అన్ని రహదారులు హిందూపురంకి రానున్నాయని, హిందూపురం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బాల కృష్ణ నిరంతరం కృషి చేస్తారని తెలియజేశారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికా రులను, కాంట్రాక్టర్లు ను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, టీడీపీ నాయకులు సుమో సీనా, నూరుల్లా, ప్రవీణ్, రూరల్ మండల కన్వీనర్ రాము, మునిసిపల్ డిఈఈ వాణి, ఏఈ శంకర్, కాంట్రాక్టర్ వైసీ ప్రభాకర్ పాల్గొన్నారు.



## వసతి గృహాల విద్యార్థులపై

# కొరవడిన వార్డెన్ల ప్రత్యేక శ్రద్ధ

### –వర్కర్లకు పనులు అప్పగించేసి డ్యూటి సమయం కంటే ముందే వెళ్లిపోతున్న కొందరు వార్డెన్లు

### – సెలవు రోజుల్లో విద్యార్థులు బయటతిరుగుతున్నా వార్డెన్ల పర్యవేక్షణ కరవు ?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారిని సొంత పిల్లలుగా చూసుకోవాలని ప్రతి నెల జిల్లా స్థాయిలో నిర్వహించే సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమశాఖ వార్డెన్ల సమావేశంలో ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు పదే పదే ఆదేశాలిస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో కొందరు వార్డెన్లు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఏమో కాని..... కనీసం డ్యూటి సమయంలో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటలు కూడా వసతి గృహంలో ఉండటం లేదు. వసతి గృహంలో వర్కర్లకు అవసరమైన సరుకులు ఇచ్చేసి.. విద్యార్థులకు సమయానికి భోజనం అందించాలని పనులు చెప్పేసి.. డ్యూటి సమయం కంటే ముందే వెళ్లిపోతున్నారు. జిల్లా కేంద్రంలోని వసతి గృహాల్లో కొందరూ వార్డెన్లు సమయ పాలన పాటిస్తూన్నా... మరికొందరూ డ్యూటి సమయం ముందే వెళ్లిపోతు న్నారు. విద్యార్థుల మెను ప్రకారం భోజనం పెట్టామా... వెళ్లిపోయామా అంతవరకే మా బాధ్యత అనే రీతిలో కొందరూ వారెన్లు విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు 51, గిరిజన సంక్షేమ వసతి గృహాలు 6, బీసీ సంక్షేమ వసతి గృహాలు 56 ఉన్నాయి. ఈ వసతి గృహాల్లో వేల మంది విద్యార్థిని, విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు.

అయితే గత రెండేళ్ల నుంచి వసతి గృహాల్లో కొందరు విద్యార్థులు ఓ వైపు చదువుల్లో ఒత్తిడి, మరో వైపు తల్లితండ్రులను వదిలిపెట్టి ఉండలేకపోవడం, ఇంటి పైన ద్యాస, మరికొందరు విద్యార్థులు అల్లరి చేస్తున్నారని పాఠశాలలు, వసతి గృహాల్లో మందలింపులతో ఒత్తిడికి గురై ఆత్మహత్య, కొందరు విద్యార్థులు చెప్పపెట్టకుండా వెళ్లి పోతున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే ఇందులో వార్డెన పర్యవేక్షణ లోపం, విద్యార్థులపై వ్యక్తిగత ప్రత్యేక శ్రద్ద వహించకపోవడం, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి గురౌతున్నారు అనే వాటిని గుర్తించకపోవడం కూడా ఒక కారమణనే విమర్శలు వస్తున్నాయి. వసతి గృహాల నుండి విద్యా ర్థులు వెళ్లిపోయిన ఘటనలను పరిశీలిస్తే.... గత ఏడాది గుత్తి సాం ఘిక సంక్షేమ ప్రీ మెట్రిక్ బాలుర వసతి గృహంలో ఓ విద్యార్థి పాఠశా లకు వెళ్లి... తిరిగి వసతి గృహంకు రాలేదు.. దాదాపు వారం రోజులు విద్యార్థి అచూకి కోసం వెతికారు..దీనిపై పోలీసు స్టేషన్‌లో ఆ వసతి గృహ వార్డెన్ ఫిర్యాదు చేశారు. గత విద్యా సంవత్సరంలోనే జిల్లా కేంద్రంలోని రామ్ నగర్‌లో ఉన్న బీసీ కళాశాల వసతి గృహంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి వసతి గృహంలోనే అనుమానస్పద స్థితిలో మృతి చెందినా, ఆ తరువాత ఆత్మహత్యే అని పోస్టుమార్టం రిపోర్టులో తెలిసింది.

ప్రస్తుత విద్యా సంవత్సరంలో నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న బీసీ బాలుర ప్రీ మెట్రిక్ వసతి గృహంలో నలుగురు విద్యార్థులు పాఠశాలకు వెళ్లి ... తిరిగి సాయంత్రం వసతి గృహంకు రాలేదు. రెండు రోజుల తరువాత తిరుపతిలో ఉన్న గుర్తించి పోలీసుల సహాయంతో తీసుకువచ్చారు. ఇలాంటి ఘటనలే అనేక వసతి గృహాల్లో చోటుచేసుకున్నా కొన్ని వెలుగులోకి రాని సందర్భాలున్నాయి. ఇది ఇలా ఉంటే నగరంలోని ప్రీ మెట్రిక్ ఎస్సీ,బీసీ బాలుర వసతి గృహాల్లో విద్యార్థులు సెలవు రోజుల్లోనూ, సాయంత్రం వేళ్లలోనూ విద్యార్థులు బయటకు వచ్చి రోడ్లపై తిరుగుతున్నా సంబంధిత వార్డెన్ల పర్యవేక్షణ కొరవడింది. విద్యార్థులు బయటకువచ్చిన రోడ్లు దాటుతున్న సందర్భాలల్లో ప్రమాదశాత్తు రోడ్డు ప్రమాదాలకు గురైతే ఎవరూ బాధ్యత వహిస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## శాశ్వత పరిష్కారానికి చర్యలు : పరిటాల శ్రీరామ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :గురువారం కురిసిన భారీ వర్షాల కారణం గా దెబ్బతిన్న ఈదుల వంక బ్రిడ్జిని ప్రజల సౌకర్యార్థం యుద్ధ ప్రతిపాదికన అందుబాటు లోకి తేవడానికి, సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నట్లు ధర్మవరం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. గురువారం రాత్రి కురి సిన భారీ వర్షం దాటికి దెబ్బతిన్న ఈదుల వంక బ్రిడ్జిని శనివారం పరిటాల శ్రీరామ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ ల పరిధిలోని సుమారు15 మారు మూల గ్రామాల ప్రజల తమ నిత్యవసరాలు, దయనందిన కార్య కలాపాల నిమిత్తం రాకపోకలు సాగించి ముదిగుబ్బ -మల్లేపల్లి రహదారిలోని ఈదుల వంక బ్రిడ్జి వర్షం కారణంగా దెబ్బతిన దంతో పై గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థి తి నెలకొందన్నారు. ఈదుల వంక బ్రిడ్జి దెబ్బ తినడంతో సుమారు 15 గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావడానికి సుమారు 20 కిలో మీటర్ల మేర చుట్టి రావాల్సిన పరిస్థితి నెలకొంది. తద్వారా వ్యయభారాలు పెరుగుతాయని, అత్యవసర సమ యంలో తీవ్ర ప్రమా దాలకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు. 15 గ్రామాల ప్రజల సౌకర్యార్థం ధ్వంసం అయిన బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలంటే సంబం ధించిన నివేదికను రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. నిర్మాణానికి అవస రమైన నిధులు, అనుమతులు కోసం కలెక్టర్ తో చర్చిస్తా మన్నారు. గత ప్రభుత్వం లో దెబ్బ తిన్న బ్రిడ్జిని శాశ్వతంగా బాగు చేయక తాత్కాలికంగా మట్టి రోడ్డు వేయడం జరిగిందని , గురు వారం కురిసిన వర్షం ధాటికి నేలకూరడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాల ప్రజల సౌకర్యార్థం, భవిష్యత్తులో ఇటువంటి ప్రమా దాలు జరగకుండా శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన ప్రణాళికల రూపొం దించాలని, వాటి నిర్మాణానికి అవస రమైన ఎస్టిమేషన్లు తయారు చేయాలని అధికారులకు ఆయన తెలిపారు, ప్రస్తుతం వ్యవసాయ పనులు జరిగే కాలమని ఈ రహదారి దెబ్బ తినడంతో పొలాలకు వెళ్లాల్సిన రైతులు ఇబ్బందులకు గురి అవుతారని, తక్షణమే తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలని అధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, తాసిల్దార్ నారాయణస్వామి, బాబి, తుమ్మల సూరి. సంకేపల్లి మాజీ సర్పంచ్ రమేష్ బాబు, సూర్య శేఖర రాజు, నారాయణ స్వామి, ఆనంద్. పంచాయతీరాజ్ డిఇ శ్రీరాములు వారి సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలో విజువల్ పోలీసింగ్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో విజువల్ పోలీసింగ్ నిర్వహించారు ఎస్ఐ ప్రసాద్, డ్రంక్ అండ్ డ్రైవ్ ఎవరైనా చేసిన, త్రిబుల్ రైడింగ్ చేసిన, చర్యలు తప్పవని ఆదేశాలు జారీ చేశారు. వేగంగా వెళుతున్న యువతకి వారి ఇంట్లో వారి కోసం, ఎదురు చూస్తూ ఉంటారని వేగంగా వెళ్లకుండా జాగ్రత్తగా వెళ్లి ఆరోగ్యంగా ఇంటికి వెళ్లాలని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్



పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎస్ఐ ప్రసాద్.

## క్యాన్సర్ బాధిత కుటుంబానికి అల్ ఇందాద్ ట్రస్ట్ ఆర్థిక సాయం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని శాంతి నగర్ కు చెందిన హిదాయత్ కుమారుడు బ్రౌన్ మారో క్యాన్సర్ తో బాధ పడుతుండటంతో అల్ ఇందాద్ ట్రస్ట్ సభ్యులు దీనిని గుర్తించి దాతల సహకారంతో శనివారం రూ.25,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డి.ఎస్.అమన్ బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి,ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉమర్ ఫరూక్, ట్రెజరర్ అర్షాద్, బ్లడ్ బ్యాంక్ సాదిక్, సహాయ కార్యదర్శి ఉస్మాన్, హసీబ్, అనీస్, రెహ్మాన్ పాల్గొన్నారు.

## బీటిపిలో పెరుగుతున్న నీటిమట్టం

### భైరవణ తిప్ప ప్రాజెక్టుకు భారీగా వరద నీరు



గుమ్మగట్ట,మేజర్ న్యూస్ :గుమ్మగట్ట మండలం భైరవానితిప్ప ప్రాజెక్టుకు వరదనీరు భారీగా వచ్చి చేరుతోంది. కర్నాటకలోని పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వరదనీరు రిజర్వాయర్లోకి వచ్చి చేరుతోంది. శనివారం 1907 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతున్నట్లు రిజర్వాయర్ ఏఈఈ హరీశ్ తెలిపారు. రిజర్వాయర్ కెపాసిటీ 2 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.67 టీఎంసీల నిల్వ ఉంది. పూర్తి స్థాయి నీటిమట్టం 1655 అడుగులు కాగా.. ప్రస్తుతం 1645.2 అడుగులు ,కాగా ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సామూహిక వ్రతాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం అశోక్ నగర్ లో వెలసిన శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 150 జంటలతో శాస్త్రోక్తంగా ఆలయ రుత్వికులు వేదమంత్రోచ్ఛారణల నడుమ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరింపజేశారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంబటి ఫణిరాజ్, వెంకట కృష్ణారెడ్డి, తిరువీధుల జగదీష్, బయ్యన్న గారి బద్రీనాథ్, వెంకట కిషోర్ రెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మురడి అంజన్న సేవలో లోకాయుక్త జడ్జి పి. రజిని



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మురడి అంజన్న సేవలో లోకయుక్త జడ్జి రజిని.. ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన హీరేహాళ్ మండలం లోని మురడి ఆంజనేయస్వామి సేవలో కర్నూల్ లోకయుక్త జడ్జ్ రజిని స్వామివారిని శనివారం దర్శించుకున్నారు... జడ్జికు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.. అనంతరం జడ్జికి ఆంజనేయ స్వామి ప్రతిభను అందించి తీర్థప్రసాదాలు ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, అర్చక సమైక్య మండలి సభ్యుడు పవన్ అందజేశారు. తాసిల్దార్ శ్రీనివాసులు, రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానంద యోగకేంద్రం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని పాండు రంగ నగర్ లో వివేకానంద యోగా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో వైదిక హెూమ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ప్రతి అక్క, చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టి ఈ వేడుకలను జరుపుకోవడం విశేషం. రాఖీ జరుపుకునేందుకు పండితులు సూచించిన శుభ గడియలలో చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు.ప్రతి ఏటా శ్రావణమాసంలో వచ్చే శ్రావణ పౌర్ణమి రోజున ఈ వేడుకలను నిర్వహిస్తుంటారు. చిన్నారులు మొదలుకొని వృద్ధుల వరకు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైదిక హెూమం నిర్వహించి సామూహిక యజ్ఞోపవిత ధారణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివేకానంద యోగా తెరపికేంద్రం అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి బద్రీనాథ్,హెూమ వెంకటేష్, దేవాంగం శంకరప్ప, బాలాజీ కుమార్,రాజశేఖర్, యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశోధనాత్మక గ్రంథం ఆవిష్కరణ

### - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**కొత్త చెరువు, మేజర్ న్యూస్:** ప్రజలకు ఉపయోగ పడే విధంగా మంచి విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే గ్రంథాలను రచించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రచ యితలను కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కొత్త చెరువు చెందిన రచ యిత రిటైర్డ్ విశ్రాంత ఉపాధ్యాయులు అప్పన్న గారి వెంగన్న రచించిన కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశో ధనాత్మక గ్రంథాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి చేతుల మీదు గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా విద్యారంగానికి అత్యంత కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యా యులు వెంగన్న ఎంతో అనుభవంతో కొత్తచెరువు సమగ్ర చరిత్ర గ్రంథాన్ని ప్రజలకు ఉపయోగ పడేలా రచించారని కొనియాడారు. ప్రతి ఒక్కరికి ఉపయోగప డేలా మంచి విజ్ఞానం, వినోదం కలిగించే మరెన్నో గ్రంథాలను తయారు చేయాలని ఎమ్మెల్యే కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భావి తరాలకు ఉపయోగ పడే విధంగా కొత్త చెరువు సమగ్ర పరిశోధనాత్మకమైన గ్రంథం అని కొని యాడారు. ఇలాంటి గ్రంథాల వల్ల కొత్తచెరువుకు పూర్వ వైభవం రావాల న్నారు. పుట్టపర్తికి తీసిపోనీ విధంగా కొత్తచెరువు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త చెరువు అంటే ప్రతి ఒక్కరికి గుర్తుండా ల్సిన అంశం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ను పదవీచితుడిని చేసినప్పుడు మహా ఉద్యమం ఈ ప్రాంతం నుంచి ప్రారంభమైం దని గుర్తు చేశారు. ఈ ఉద్యమ పేరుతో ఇందిరాగాంధీ లాంటి రాజకీయ మేధావులు కూడా ఈ గడ్డ పోరాటానికి తలవంచి మళ్లీ ఎన్టీ రామారావు ను ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టే విధంగా ప్రజలు మద్దతు పలికారని పేర్కొన్నారు .అందుకే కొత్తచెరువు అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని ఎల్లప్పుడూ ఈ ప్రాంత ప్రజలపై ఎనలేని ప్రేమాభిమానాలు గుర్తుండేలా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు ఈ కొత్త చెరువు పై ప్రత్యేక అభిమానం ఉందని గుర్తు చేశారు. గత నెలలో కొత్తచెరువు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యే కంగా ఈ విషయాన్ని గుర్తు చేశారని పేర్కొ న్నారు. కొత్తచెరువు సమగ్ర చరిత్రలో బుక్కపట్నం చెరువు కొత్తచెరువు దేవాల యాలు , మఠాలు , విద్యా వ్యవస్థల వంటి వాటిపై విశ్లేషణాత్మక చరిత్రను అందించిన అప్పన్న వెంగన్నకు ప్రత్యేక అభినందనలు అలాగే ఈ ప్రభుత్వ విద్యాసంస్థలకు తల దాత రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామప్ప కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనం తరం కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశోధనాత్మక గ్రంథాలను మాజీ మంత్రి , ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత వెంగన్న ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శాలువతో సన్మానించి సత్కరిం చారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ప్రధానోపా ధ్యాయులు గోపాల్, ప్రధానోపాధ్యాయులు శివయ్య రామకృష్ణయ్య, నాగేంద్రప్ర9సాద్, బెంగళూరు సుబ్బయ్య పీవీ రాజీవ్ టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ వలపు శ్రీని వాసులు సూర్య నారాయణ, ప్రకాష్ , లక్ష్మీనారాయణరెడ్డి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే జీవితాలలో మార్పు, అభివృద్ధి

### - గిరిజనులు తమ పిల్లలను బడులకు పంపించి బాగా చదివించాలి
### - ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో జిల్లా రెవెన్యూ అధికారి.మలోల
### - ఆకట్టుకున్న గిరిజన విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** చదువుతోనే గిరిజనుల జీవితాలలో మార్పు, అభివృద్ధి, గుర్తింపు సాధ్యమని, గిరిజనులు తమ పిల్లలను బాగా బడులకు పంపి ఉన్నత చదువులు చదివించాలని జిల్లా రెవిన్యూ అధికారి మలోల సూచించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవంను రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నగరంలోని గిరిజన భవనంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఆర్ఓ మలోల, ఆర్ డి ఓ.కేశవనాయుడు, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి శ్రీనివాసరావు,ఆర్ యం ఓ.డాక్టర్ హేమలత, తహశీల్దార్ హరి కుమార్, ట్రైకా డైరెక్టర్ రమేష్ నాయక్, డి వి యం సి సభ్యులు చిరంజీవి, మోహన్,సాకే గోవింద్, జిల్లాలోని గిరిజన సంఘాల నాయకులు కేశవ నాయక్,వీరంజనేయులు, రాజు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఆర్ మాట్లాడుతూ స్వదేశీయులకు సంబంధించి ఎటువంటి కలుషితం లేని వారు ఇంకా భారతీయులు ఉన్నారంటే వారే గిరిజనలుని తెలిపారు.ప్రపంచంలో ఉన్న ఆదివాసులు (గిరిజనులు) సమాజంలో ఆర్థిక అభివృద్ధికి నోచుకోక వారి హక్కులకు, సాంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలుగుతుందని, వీరిని సమాజానికి దూరంగా నెట్టివేయబడుచున్నారని తమ సర్వేల ద్వారా గ్రహించిన ఐక్యరాజ్యసమితి, ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవము ను ప్రతి సంవత్సరం ఆగస్టు 9న నిర్వహించాలని తీర్మానించి ఆమోదముద్ర వేసిందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత భారత రాజ్యాంగం లో గిరిజనులకు పొందు పరిచిన హక్కులు చట్టాల కు అనుగుణంగా గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వాలన చేసి డాక్టర్ బి ఆర్.అంబెద్కర్ మన్యం వీరుడు అల్లూరిసీతారామరాజు,ఏకలవ్య, గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలు చేసిన సాంస్కృతిక, గిరిజన నృత్యాలు అందరిని అలరించాయి. అనంతరం గిరిజన సంక్షేమ సంఘాల నాయకులను డిఆర్ఓను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షకులు సురేష్, గిరిజన సంఘాల నాయకులు శ్రీరాములు, అశోక్ నాయక్, సాకే. ముసలయ్య నాయక్,సాకే.వీరాంజనేయులు, ఎస్.కె.మహేష్ నాయక్, శివ శంకర నాయక్,పోల వీరంజనేయులు, పి.మహేష్,జి.మల్లికార్జున్ నాయక్,సురేష్ నాయక్,వెంకటప్ప,జయరాం నాయక్,శ్రీనివాసులు నాయక్,రాజు నాయక్,గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది,స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ఘనంగా శ్రావణ పౌర్ణమి వేడుకలు

అగళి మేజర్ న్యూస్ : మండలం లోని అన్ని దేవాలయాల్లో శనివారం శ్రావణమాసం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అగళిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి, శంకరలింగేశ్వరా స్వామి మధూడి వీరభద్ర స్వామి, నరసంభూది రంగనాథ స్వామి దేవాలయం లో మూలవిరాట్ లకు వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన



తదితర పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### అక్కా, చెల్లెమ్మలకు సరైన

# ఉపాధి కల్పించాలన్నదే కూటమి ధ్యేయం

**- రక్షా బంధన్ వేడుకల్లో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో అక్క చెల్లెమ్మలకు సరైన ఉపాధి చూపించాలని.. దీనికి నాతో పాటు ప్రభుత్వం కూడా కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పరిటాల శ్రీరామ్ కు తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, పట్టణానికి చెందిన పలు వర్గాలకు చెందిన మహిళలు రాఖీలు కట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యాలయంలో సందడి వాతావరణం కనిపించింది. శ్రీరామ్ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ... తనకన్న చిన్న వయసు ఉన్న వారిని ఆశీర్వదించారు. తనకన్న పెద్ద వయసు ఉన్న వారు శ్రీరామ్ ను ఆశీర్వదించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడటం ఆనందంగా ఉందన్నారు. వీరికి కొంత మేర తాను రుణపడి ఉన్నారన్నారు. చేనేత వృత్తిలో మహిళలది కీలక పాత్ర ఉందన్నారు. అయితే చాలా మందికి ఇటీవల ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారన్నారు. వీరి కోసం గార్మెంట్స్ తరహా పరిశ్రమలు తీసుకురావడంతో పాటు పలు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. వీటిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ తో మాట్లాడామన్నారు. త్వరలోనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి అక్క, చెల్లెళ్లకు రక్షా బంధన్ సందర్భంగా శ్రీరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోవిందాపురంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం



**- హాజరైన నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప.నాయకులు.**

**మడకశిర, మేజర్ న్యూస్:** వైస్సార్సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గోవిందాపురం గ్రామ పంచాయతీ లో శనివారం బాబు ష్యూరిటీ మోసం గ్యారేంటి కార్యక్రమాన్ని స్థానిక వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, రూరల్ అబ్జర్వర్ మధుమతి రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు స్థానిక నాయకులు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో పార్టీ ని పటిష్టం చేయాలనీ వారు నాయకుల కు సూచించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రజలకు చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని అదేవిధంగా వైసీపీ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురించేస్తోందని వారు తెలిపారు.వచ్చే 2029అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే గా ఈరలక్కప్ప ను,ముఖ్య మంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రతి వైస్సార్సీపీ నాయకులు పనిచేయాలని నాయకుల కు వారు సూచించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ,జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి , మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవితా సత్యనారాయణ, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు శేషాద్రి, నరసింహ, మల్లి కార్జున గౌడ ,సర్పంచులు మెలవాయి రంగనాథ్, ఎంపీటీసీ గోవిందపురం,జయరాం, సీనియర్ నాయకులు బాలరెడ్డి, జిల్లేడు గుంట మంజునాథ్, టీడీపల్లి రంగనాథ్, నాగభూషణ్ రెడ్డి ,నీలకంఠాపురం తిప్పేస్వామి, ఈరే గౌడ్, తిప్పారెడ్డి,నాగేంద్రప్ప, చిత్త య్య, కృష్ణ మూర్తి, ఉమేష్, రమేష్,గుండుమల నాగేష్, మంజు, జయ రాం, నాగరాజు నాయక్, గంగాధర్, నాగేంద్ర, నారా యణ ప్ప,విజయ్,చిత్రలింగప్ప, సిద్దేశ్, నా యకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా

# పౌర్ణమి గరుడ సేవ

**అడ హక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఘనంగా పున్నమి గరుడ సేవలను ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, ఆడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, భక్తాదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలకు అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు ప్రత్యేక పూజలు, అర్చనలు, వివిధ అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అలంకరణతో కూడిన ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఆసీనులు చేసి దాతలైన చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, భక్తుల నడుమ గోవింద నామ స్మరణతో పట్టణ పురవీధులలో ఊరేగించారు. అనంతరం చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుమల తిరుపతిలో ప్రతినెల నిర్వహించే సాంప్రదాయ పద్ధతిలో ధర్మవరం పట్టణంలో కూడా దేశ, రాష్ట్రముల యొక్క సుభిక్షం కొరకు, ప్రజలు సుఖశాంతులతో ఉండాలన్న అదృష్టంతో ఈ పౌర్ణమి గరుడ సేవలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతల సహాయ సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్ముందు ఆసక్తి గల భక్తాదులు గాని, దాతలు గాని ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు సేవలో భాగంగా ఆలయ కార్యాలయంలో సంప్రదించవచ్చునని తెలిపారు. పట్టణ పురవీధులలో విచ్చేసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కు భక్తాదులు విశేషంగా పూజలు నిర్వహించి, తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తాదులు పాల్గొన్నారు.

## రక్షణకు ప్రతీక రక్షాబంధన్..



**చెన్నై కొత్తపల్లి ,మేజర్ న్యూస్** రక్షణకు ప్రత్యేకంగా రక్షాబంధన్ పండుగను జరుపుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. శనివారం రామగిరి బ్రహ్మకుమారి సేవా కేంద్రం నుండి బ్రహ్మకుమారి రజిని వెంకటాపురం గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు రక్షాబంధన్ సందర్భంగా భగవంతుని సందేశాన్ని వినిపించి భగవంతుని రక్షణగా రాఖీ కట్టడం జరిగింది. అలాగే సోదరులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం నిర్వాహకురాలు సిస్టర్ రాదక్క ఆధ్వర్యంలో రక్షాబంధన్ (రాఖీ పండుగ) వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాధక్క తో పాటు మనోహర్ గుప్తా అశోక్ కుమార్ ధనుంజయ, సుధాకర్, శ్రీనివాసులు తోపాటు పలువురు రాఖీ పండుగ విశిష్టతను తెలుపేందుకు పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, పోలీస్ స్టేషన్లో, రైల్వే స్టేషన్లు, వివిధ విద్యాలయాలు, కళాశాలలు తదితరచోట్ల రాఖీలను కడుతూ రాఖీ పండుగ యొక్క విశిష్టతను వారు తెలియజేశారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫారానికి మరమ్మతులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం మలసముద్రం పంచాయతీలోని జక్కసముద్రం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫారం కాలిపోయిన కారణ ంగా మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ-అశ్వర్థ రెడ్డి తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఇందువలన సర్పంచ్ కు గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వార్డ్ మెంబెర్ అధిరంగప్ప, మెట్టెమరి శ్రీనివాసులు, విద్యుత్ శాఖ అధికారులు మరియు గ్రామప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జరిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలను అర్చకులు రాజేష్ ఆచార్యులు, ఆలయ కమిటీ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, జింక రాజేంద్రప్రసాద్ తదితరులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నరు. స్వామివారిని వివిధ ఆభరణాలతో, వెండి ఆభరణాలతో, వివిధ పూలమాలలతో విశేష అలంకరణ గావించారు. అనంతరం రక్షాబంధన్ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు విశేషంగా పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవ సలహాదారుడు అన్నం అరవిందు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని సాయి నగర్లో గల లయోలా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా గౌరవ సలహాదారులు అన్నం అరవింద్ తెలిపారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ విశిష్టత, వాటి చరిత్ర గూర్చి విద్యార్థులకు వివరించడం జరిగిందని వారు తెలిపారు. నీవు నాకు రక్ష - నేను నీకు రక్ష, మనమందరం ఈ దేశానికి, ఈ సమాజానికి, సంస్కృతికి, ధర్మానికి రక్ష అన్న శ్లోకాన్ని చెప్పుకుంటూ లక్షలు ఒకరి ఒకరితో కట్టించుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి అన్నం అరవింద్ తో పాటు విద్యార్థులకు సూర్య నమస్కారాలు యోగ అభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయోల పాఠశాల కరెస్పాండెంట్ శంకర్ నాయుడు, ఉపాధ్యాయులు చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌ను సన్మానించిన నాయకులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎంపికైన నిజాం వలి, ప్రవీణ, కంచి సురేష్ లను శనివారం మండ ల తెలుగుదేశం నాయ కులు దృశ్యాలువలు తప్పి ఘనంగా సన్మా నించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో వీరికి సముచిత స్థానం ఇచ్చినట్లు తెదేపా నాయకులు కొని యాడారు. మాపై నమ్మకంతో మాకు టిడిపి పార్టీ అధి ష్టానం ఎంపిక చేసి నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలకు, రైతులకు, పార్టీ కార్య కర్తలకు, అందుబాటు లో ఉండి సేవలందిస్తా మన్నారు. సన్మా నించిన వారిలో రాష్ట్ర బీసీ కార్యదర్శి అంజనప్ప, పీట్ల సుధాకర, ఆరిఫ్, నాయకులు అంజి నప్ప, చంద్రశేఖర్ రెడ్డి, షబ్బీర్, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, సుధాకర, షాను రున్నారు.

## విద్యుత్ సమస్యపై ఆందోళన



అమడగూరు, మేజర్ న్యూస్: మండలం మహమ్మ దాబాద్ గ్రామ పంచాయతీ లోని జేకేపల్లి తో పాటు గ్రామాల్లో మూడు రోజులుగా విద్యుత్ నెలకొంది. విద్యుత్ లేని కారణంగా రైతులు, ప్రజలు చాలా ఇబ్బంది పడు తున్నారు. మహమ్మ దాబాద్, జెకేపల్లి పంచాయతీలు అంధ కారంలోకి వెళ్లిపో యాయి. విద్యుత్ అధికారులకు ఎంత మొర పెట్టుకున్న పట్టించుకోక పోవడం రైతులు ఆందోళనకు దిగారు. విద్యుత్ అధికారులు సమ స్యలపై స్పందించరని ముడుపులిస్తేనే పనులు చేస్తారంటూ ఆరోపించారు. రెండు పంచాయతీలో ఉన్నటువంటి విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ అధికారి ఏడీ ఓబులేసు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. అనం తరం గ్రామ ప్రజలను, రైతుల నుండి తగు సూచనలు తీసు కున్నారు. ఏఈ చంద్ర నాయక్ ను లైన్మెన్ సునీల్ ని, ఫోన్ ద్వారా విచారించి ధర్నాకు మహమ్మ దాబాద్ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్నటువంటి కరెంటు లైన్ మాన్ ని కరెంటు ఏఈ ని లైన్ మాన్ లను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్య క్రమంలో నాయకులు ప్రజలు రైతులు భారీ ఎత్తున పాల్గొని ధర్నా నిర్వహించారు.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ , సింగిల్ విండో డైరెక్టర్లను సన్మానించిన టీడీపీ నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : తెదేపా మొట్టమొదటి మండల కన్వీనర్ సీనియర్ నాయకులు విరుపాక్షి రెడ్డిని నాయకులు పూల మాలలు వేసి, దుశ్యాలువలు కప్పి సన్మానించారు. తదనంతరం నల్లమాడ లో స్వాతి క్లినిక్ లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రేమ నాథ రెడ్డిని, సింగల్ విండో డైరెక్టర్ వైసీ గంగులప్ప నాయుడును, నాగే నాయక్ లను తెలు గుదేశం నాయకులు లను సింగల్ విండో అధ్యక్ష డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సంద ర్భంగా వీరు పాల్గొ నడంతో ఈ సంద ర్భంగా పలువురు పూల మాలలు వేసి దుశ్యాలులతో కేక్ కట్ చేసి సంబరాల నిర్వ హించి నిర్వహించారు. రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రామాం జనేయ నాయుడు, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, కొట్ల మంజూ రెడ్డి, పెద్దప్పయ్య నాయు డు, శివ ప్రసాద్ రెడ్డి, వెంకటరమణప్ప నాయుడు, మధు సూదన్ రెడ్డి, వెంకట రమణప్ప నాయుడు, వెంకటరమణ నాయుడు, మహేంద్ర, మధుసూదన్ రెడ్డి, అరవింద్ బాబు, శ్రీనాథ్, రామప్ప, ఎస్ కేశవరెడ్డి, బాల్ రెడ్డి గంగులప్ప బిజెపి తదితర నాయకులు ఉన్నారు.

## గర్భిణుల ఆకలి తీర్చడం పూర్వజన్మ పుణ్యం

### లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చే సిన గర్భిణీ మహిళ లకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ శు క్రవారం దాదాపు 60 మంది మహి ళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథావిధిగా నిర్వ హించడం జరిగింది. కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృ మూర్తులకుగర్భిణి లకు భోజనం ఉచితంగా అందజే యడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్ర మండలి పాల్గొన్నారు.



# వస్తా నీ వెనుక.. సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

### – మొదటగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు చేసిన సినిమా యూనిట్

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద శనివారం వస్తా నీ వెనుక సినిమా షూ టింగ్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేసి క్లాఫ్ కొట్టి ప్రారంభించారు. మొదటగా సభ్యులు ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది. కదిరి పట్టణానికి చెందిన ప్రసాద్ రెడ్డి కుమా రుడు నికిత్ హీరోగా ఈ సినిమా రూపు రుద్దుకోవడం జరుగుతోంది. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సినిమా యూనిట్ బృంద సభ్యులను అభినందించారు.




# మట్కా గ్యాంబ్లింగ్ జూదరులపై కఠిన చర్యలు

### – ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐగా వెంకటేశ్వర్లు బాధ్యతలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలియజేశారు. ఎవరైనా వన్ టౌన్ పరిధిలో అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని, నిందితులపై, కఠిన చర్యలు తప్పవని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా పోలీస్ స్టేషన్కు వెళ్లాలంటే తెలిసినవాళ్లు ఎవరూ లేరని చాలామంది పోలీస్టేషన్కు రావాలంటే భయపడతారని ఎవరి ప్రమేయం లేకుండా డైరెక్ట్ గా పోలీస్ స్టేషన్కు రావాలని తమని సంప్రదిస్తే పూర్తి న్యాయం



చేస్తానని బాధితులకి భరోసా ఇచ్చారు సీఐ వెంకటేశ్వర్లు బాధితుల వద్ద నుంచి ఎవరైనా వడ్డీ వ్యాపారులు పీడించి అధిక వడ్డీ , వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటానని వెంకటేశ్వర్లు మీడియా సమావేశంలో తెలియజేశారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు కొరకు వినతి

తనకల్లు, మేజర్ న్యూస్ : కౌలు రైతులకు గుర్తిం పు కార్డులను మంజూ రు చేసి, వారికి ప్రభు త్వ పథకాలు అందే విధంగా అమలు చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప యాదవ్ చీకటిమ నపల్లి గ్రామ విఆర్ఓ మనోహర్ కు శనివా రం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చౌడప్ప యాదవ్ మాట్లాడు తూ కౌలు రైతులు పంటల సాగు, విత్తనాలు, ఎరువులు, పంట బీమా, సబ్సి డీల లభ్యతలో అనేక సమస్యలు ఎదుర్కొం టున్నారని తెలిపారు. గుర్తింపు కార్డులు ఉంటే అన్ని ప్రభుత్వ పథకాల అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ వంటి పథకాలు ప్రయోజనాలు వారికి సులభంగా అందు తాయని చెప్పారు. కౌలు రైతుల ఆర్థిక స్థితి బలపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు భూషణ పాల్గొన్నారు.

## సింగల్ విండో డైరెక్టర్ గంగులప్పకు అభినందనల వెల్లువ



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ సహకార ప్రాథమిక సంఘం డైరెక్టర్ గా మండలం లోని దొన్నికోట గ్రామా నికి చెందిన యనమల చిన్న గంగులప్ప నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్య క్రమంలో పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి అభి నందనలు తెలియ జేశారు. అందులో భాగంగానే మాజీ విఆర్వో తెలుగుదేశం సీనియర్ నాయకులు బసిరెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యే కంగా అభినందనలు తెలియజేశారు. మహేంద్ర రెడ్డి వీఆర్వో ఉన్న సమయంలో వైసీ గంగులప్ప సహాయకులుగా పని చేయడం ఇంటిలోనే నమ్మకస్తుడిగా ఉండి అన్నదమ్ముల కన్నా ఆత్మీయుడుగా ఉండ డంతో ప్రత్యేకంగా నమ్మకం వ్యక్తిగా ఉండ డంతో ప్రమాణ స్వీకా రోత్సవం కార్యక్రమా నికి వచ్చి శిష్యుడికి తెలియజేసి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. దీంతో తన పైన ఎంతో నమ్మకముతో కష్టప డిన కార్యకర్తగా ఉన్నం దున పదవుల పంపకంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్థానం కల్పించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞ తలు తెలియజేశారు. తన ప్రమాణ స్వీకారచో కార్యక్రమానికి తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ ఆది వాసుల దినోత్సవం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిజి ప్రాజెక్టు గిరిజన బాలికల పాఠశాలలో శనివారం ప్రపంచ ఆది వాసుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకుల తోపాటు ఎంపీడీవో రామానాయక్ పాల్గొ న్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ ఆదివాసి సంస్కృతి, సంప్రదా యాలు, ఆచార వ్యవహారాలను భవిష్యత్తు తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపు నిచ్చారు.ఆదివాసుల జీవన విధానం, అరణ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్ష ణలో వారి పాత్రను గుర్తిస్తూ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక ప్రసంగాలు ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు, ప్రిన్సిపాల్ మేరీ, ఉపాధ్యాయులు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ చెక్క బహిరంగ వేలం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డిపల్లి జిల్లా జైలు ఆవరణలో వేరుశెనగ చెక్క బహిరంగ వేలము నిర్వహిస్తున్నట్లు జిల్లా జైలు పర్యవేక్షణ అధికారి అనిల్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ వేలం సోమవారం గంటలకు కడప రేంజ్ అధికారుల పర్యవేక్షణ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. 20వేల రూపాయలు ధరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నదలచినవారు ముందస్తుగా కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు.

## నీలకంఠాపురం ఆలయంలో సత్యనారాయణ పూజ

మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర మండ లం నీలకంఠాపురం గ్రామంలోని దేవస్థానం లో శ్రావణ మాస రాఖీ పౌర్ణమి సందర్భంగా.. సత్యనారాయణ



పూజలో భక్తులు పాల్గొని స్వామి వారికి భక్తి శ్రద్ధలతో పుష్పములు ఫలములు,నైవేద్యాలు సమర్పించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ అర్చకులు ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అక్క చెల్లెమ్మలకు అన్నగా.. అండగా.. పవన్ కళ్యాణ్..

## - ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత స్ఫూర్తితో...

## ఆడపడుచులకు బాసటగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్

## - జనసేన ఆధ్వర్యంలో అట్టహాసంగా రక్షాబంధన్ వేడుకలు...



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అక్క చెల్లెమ్మలకు అండగా అన్నగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆడపడుచులకు బాసటగా టీసీ వరుణ్ ఆధ్వర్యంలో అనంతపురం సప్తగిరి సర్కిల్ కార్యాలయం వద్ద రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జనసేన పార్టీ అధిష్టానం పిలుపు.. జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనలతో ఉమ్మడి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వేడుకలు.. అక్క చెల్లెమ్మలకు చీరలు పంపిణీ చేసినట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ.. మహిళల పక్షపాతి ప్రభుత్వం మాది అని, కూటమి ప్రభుత్వంలో ఆడపడుచులకు అండగా దీపం 2, ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం.. ఆగస్టు 15న స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేస్తోందన్నారు. త్వరలో మహిళల కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. అనంతలో అహుడ ఆధ్వర్యంలో పింక్ టాయిలెట్ల నిర్మాణం చేయబోతున్నామన్నారు. టీసీ వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలలో పాల్గొనేందుకు మహిళలు అధిక సంఖ్యలో రావడంతో జనసేన పార్టీ కార్యాలయం లో పండుగ వాతావరణం కనిపించింది. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర కార్యదర్శి లాల్ స్వామి, వీర మహిళ శైలజ కుమారి, నాయకులు రామాంజనేయులు పవనిజం రాజు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఆదివాసీల జీవన విధానం సమాజానికి ఆదర్శం

## - ఆదివాసీ సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలి

## - శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆదివాసీల జీవన విధానం సమాజానికి ఆదర్శం కావాలని, వారి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలంటూ, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. శనివారం గోరంట్ల ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు ప్రకృతితో ఏకీభవించి జీవన సౌహార్దంతో ఉంటారని, వారి జీవన విధానం సమాజానికి ఆదర్శమని అన్నారు. వారసత్వ భాష, నృత్యం, సంప్రదాయాలు, వ్యవసాయ పద్ధతులు వంటి వాటిని రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరులు గిరిజనులేనని గుర్తుచేశారు. ఆధునిక సమాజంలో కూడా గిరిజనుల అభివృద్ధి మిగతా వర్గాలతో సమానంగా జరగాలని, ఈ దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోని గిరిజన హాస్టళ్లకు సెంట్రల్ ఫండ్స్, స్టేట్ ఫండ్స్, సిఎస్ఆర్ నిధుల ద్వారా సౌకర్యాల అభివృద్ధి, మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. రహదారి నిర్మాణం, భూసేకరణ, హాస్టల్ మరమ్మతులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులు బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, ఆహారం, దుస్తుల వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఏపీ స్టేట్ ట్రైబల్ అడ్వైజరి సభ్యులు సోంల నాయక్, ఏపీ అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ డైరెక్టర్ కాలే నాయక్, డీస్ట్రిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ ఎస్ శ్రీనివాసులు నాయక్, డివిజనల్ విజిలెన్స్ మనిటోరీ కమిటీ మెంబెర్ ఉమ శంకర్, ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబెర్ హరిలాల్ నాయక్ పాల్గొని ప్రసంగించారు. తొలుత మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జిల్లా సంక్షేమ అధికారి మోహన్ రామ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, కంబదూరు, విడపనకల్లు,

## నేమకల్లు అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



బొమ్మనహాళ్ (రాయదుర్గం) : రాయదుర్గం నియోజకవర్గం బొమ్మన హాళ్ మండలంలోని ప్రసిద్ధపుణ్యక్షేత్రమైన నేమకల్లులో వెలిసిన అంజన్న దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం 3వ శనివారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమారా చార్యులు ఆంజనేయస్వామి వారికి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, వెండికవచ అలంకరణ, బంగారుకిరీట ధారణ, వెండి తమలపాకు అలంకరణ, ఆకుపూజ గావించి ప్రత్యేక పుష్పాలంకరణ అనంతరం లక్షతులసీ అర్చన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మహామంగళహారతి గావించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ఆలయానికి వచ్చిన భక్తులకు దాతల ఆర్థిక సహకారంతో అన్నసంతర్పణ చేశారు. స్వామి వారి దర్శనం కోసం కర్నాటక ప్రాంతం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి ప్రైవేటు బస్సులలోను, ఇతర వాహనాల్లో దాదాపు 20వేల మంది దాకా భక్తులు స్వామి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. అలాగే కర్నాటకలోని బళ్లారి, కంప్లి మాజీ ఎమ్మెల్యేలు గాలి సోమశేఖర్ రెడ్డి, సురేష్ బాబు ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి, స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే రాయదుర్గం మండలంలోని వడ్రహొన్నూరు గ్రామంలో వెలిసిన అపులాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అశేషంగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

### పరిటాల వారి ఇంట రక్షాబంధన్ సందడి

# సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## - మాస్టర్ పరిటాల రవీంద్రకు రాఖీ కట్టిన సోదరీమణులు - తన జీవితంలో సోదరుల సహకారాన్ని మరువలేనన్న సునీత



రాప్తాడు మేజర్ న్యూస్: రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంట.. రక్షా బంధన్ సందడి కనిపించింది. అనంతపురంలోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. సోదరులు ధర్మవరపు బాలాజీ, మురళీ, కిరణ్, రాజా తదితరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టారు. మిఠాయిలు తనిపించి తన ప్రేమను చాటుకున్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, గన్ మెన్లకు రాఖీ కట్టారు. మాస్టర్ పరిటాల రవీంద్రకు సోదరీమణులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు, పరిటాల అభిమానులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరంతా ఒక ఎమ్మెల్యేగానే కాకుండా సోదరిగా భావించి ప్రతి క్షణం నా వెంట నడుస్తుంటారన్నారు. రాజకీయాల్లోకి ఇంత ధైర్యంగా నిలబడ్డానంటే ప్రజాభిమానంతో పాటు ఇలాంటి సోదరుల సహకారమేనన్నారు. ప్రతి ఇంట్లో మహిళకు రక్షణగా ఒక సోదరుడు ఉండటం అదృష్టమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ సంరక్షణ, సంక్షేమం కోసం కూటమి ఆధ్వర్యంలోని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# రమణ మహర్షి ఆశ్రమంలో పౌర్ణమి వేడుకలు

**- భారీ ఎత్తున హాజరైన మహిళా భక్తులు**
**- నారాయణ సేవలో పాల్గొన్న భక్తులు**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద గల సైతం వ్యవసాయ క్షేత్రం నందు వెలసిన రమణ మహర్షి ఆశ్రమంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు భక్తుల సమక్షంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు, సామాజికవేత్త, చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో పౌర్ణమినీ పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. తమిళనాడులోనీ అరుణాచలంలో ఇటువంటి సాంప్రదాయ పద్ధతులను పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తారు అదే పద్ధతిలో సోమవారం రమణ మహర్షి ఆశ్రమంలో ప్రతినెల పౌర్ణమి రోజున ఆశ్రమ నిర్వాహకులు చిప్పల వెంకటప్ప భక్తి ప్రపత్తుల మధ్య నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా శనివారం అటు గురు పౌర్ణమి రాఖీ పండుగ సైతం కలగలిపి భక్తి ప్రభత్తుల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు మహిళలు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా రమణ మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తులు పారాయణం తో పాటు వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రమణ మహర్షి కి వీరభక్తుడిగా నిలిచిన చిప్పల వెంకప్ప తన జీవిత సర్వస్వాన్ని రమణ మహర్షి సేవకే అంకితం చేశారు. ఈ సందర్భంగా రమణ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు అనంతరం అక్కడికి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత అక్కడికి వచ్చిన భక్తులందరికీ నారాయణ సేవ నిర్వహించారు. నారాయణ సేవలో వందలాదిమంది భక్తులు పాల్గొని ఆరగించారు

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

**అమ్మపాలే ఆయుష్షు పాలు - మండల వైద్యాధికారి నికిత**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని మండల వైద్యాధికారి నికిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ఇచ్చే పాలలో అధిక రోగ నిరోధక శక్తి కలిగి ఉంటుందని తల్లిపాలి బిడ్డకు శ్రీరామరక్ష అని అన్నారు తల్లిపాల వారోత్సవం గురించి ఆమె వివరిస్తూ ప్రతి ఒక్క మహిళ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రు పాలు తాపించాలని ఈ పాలలో రోగ నిరోధక శక్తి కలిగి ఉంటుందని అందువలన తల్లిపాలు అందించాలని ఆమె అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో కొంతమంది మహిళలు తల్లిపాలు ఇవ్వకుండా మూఢనమ్మకాలతో ముర్రుపాలు ఇవ్వకుండా ఉంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని మూఢనమ్మకాలు ప్రతి ఒక్కరు విడనాడి పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించాలని ఆమె తెలియజేశారు. గర్భవతులు సరైన పౌష్టికాహారం తీసుకుని బిడ్డకు ఆరోగ్యకరమైన జన్మనిచ్చేందుకు తల్లులు జాగ్రత్తలు పాటించి ఆకుకూరలు పాలు గుడ్లు పౌష్టికాహారాలను అంగన్వాడీ కేంద్రాలలో అందించే బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని బాలింతలు పుట్టిన తమ బిడ్డలకు ఆరు నెలల పాటు తల్లిపాలే అందించాలని 6నెలల తదనంతరం తల్లిపాలతో పాటు పౌష్టికాహారం అందించాలని బిడ్డలకు మురుపాలు ఇవ్వడం వలన తల్లులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. తల్లిపాలు మెరుగ్గా అందాలంటే గర్భ తొలి దశ నుండే పోషక విలువలు గల ఆహారం క్రమంగా తీసుకోవాలని కూరగాయలు ఖర్జూరం వెల్లుల్లి పాయ కోడిగుడ్లు పళ్ళు ఫలహారాలు తగిన మోతాదులో తీసుకోవాలని ఆహారంలో తీపి పదార్థాలు సహజంగా లభ్యమయ్యే పండ్లను కడిగి తినాలని తల్లిగా పాలిచ్చే సమయంలో కాఫీ టీ శీతల పానీయాలకు దూరంగా ఉంటే మంచిదని కూరగాయలు పప్పు ధాన్యాలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారంలో విటమిన్ సి తో ఇచ్చే పండ్లతో కలిపి తీసుకోవడం మంచిదని అన్నారు.

# రైతులను అన్ని విధాల ఆదుకునేలా చర్యలు చేపట్టాలి

**- అఖిల భారత్ రైతు సంఘం**




కనేకల్లు, మేజర్ న్యూస్ : దేశానికి అన్నం పెట్టే రైతులను అన్ని విధాల ఆదుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం సభ్యులు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముల్లా శర్మాస్ వలి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా మెట్ట భూములు వేలాది ఎకరాలు ఉన్నాయి. ఈ భూముల్లో తడి పంటలు పండించాల్సినవి పంటలు 1 మొక్కజొన్న 2 కంది 3 జొన్నలు 4 సద్దలు 5 కొర్రలు 6 ఉలువులు 7 అలసందలు 8 పెసులు 9 సన్నాఫ్ లవర్ 10 పత్తి 11 మీరప్పా 12 పప్పు చనగ 13 వేరుశనగ ఇలాంటి చిరుధాన్యాలు మెట్ట భూములలో బోర్ భావి ద్వారా పండించాల్సినది, కానీ ఇలాంటి పంటలు పండించకుండా కేవలం ప్రతి ఒక్కరూ వరి పండించడం వల్ల నిత్యవసర సరుకులు వేరే రాష్ట్రాల నుంచి తెప్పించుకోవడం వల్ల అధిక రేట్లు ఆకాశానికి అంటుతున్నాయి అన్నారు. మన మండలాల్లో హెచ్ఎల్సీ లోక్లేషన్ ఆయకట్ట కిందఈ భూములలో వరి పండించేవారు వారి పొలాలకు సరిపడే ఎరువులు మందులు రైతు భరోసా కేంద్రాల నుండి మరియు సహకార బ్యాంకు మరియు సహకార ఆంధ్ర బ్యాంకు ద్వారా వరి పండించే ప్రతి రైతులకు ప్రభుత్వం నుండి ఎరువులు అందించేవారు ఇవాళ అలాంటి పరిస్థితి లేదు అన్నారు. రైతులకు వారి మెట్ట భూములలో ఏ ఏ రకాలు పంటలు పెట్టాలో రైతులకు అవగాహన కల్పించాలి వారి మెట్ట భూములలో తడి పంటలు పండించడానికి ప్రభుత్వం నుండి చిరుధాన్యాల విత్తనాలు రైతులకు అందించాలి, అలా చేస్తే ప్రతి ఒక్కరూ రకరకాలు పంటలు పండిస్తే మన భారత దేశంలో నిత్యవసరుకులు ధరలు పూర్తి తగ్గుతాయి కాబట్టి ప్రభుత్వ అగ్రికల్ అధికారులు రైతులకు వారి మెట్ట భూములలో వరి పండించడం వల్ల చిరుధాన్యాలు పంటలు పూర్తిగా తగ్గిపోతాయి. కాబట్టి వరి పంట తగ్గించాలి చిరుధాన్యాలు పంటలు పెంచాలి రకరకాల పంటలు పెట్టే విధంగా చోరువా తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఏపీ రైతు సంఘం తరపున ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మెరిట్ ఆధారంగానే

# అదనపు సీట్లు భర్తీ

**- అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రోళ్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలకు ప్రస్తుత విద్యా సంవత్సరానికి 5, 6,7,8,9,10 తరగతులకు అదనపు సీట్లు రాష్ట్ర గురుకుల సెక్రెటరీ , జిల్లా కలెక్టర్ చొరవతో మంజూరు చేశారని, ఈ అదనపు సీట్ల ప్రవేశాలకు 13న పాఠశాలలో కౌన్సిలింగ్ ఆధారంగా సీట్ల భర్తీ చేయనున్నట్లు కోఆర్డినేటర్ కే జయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 ,7, 9 తరగతులలో కూడా ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల మెరిట్ ఆధారంగా సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అదనపు సీట్లు ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఎస్సీ గ్రేడ్ 2,3 రిజర్వేషన్లు ఆధారంగా, 6 ,7 ,8 ,9 తరగతిలో కూడా రిజర్వేషన్ల ఆధారంగా భర్తీ చేయబడుతుందని తెలిపారు. ఐదవ తరగతిలో బ్రాగ్ సెట్ ప్రవేశ పరీక్ష మెరిట్ ఆధారంగా, 8 9 తరగతులకు పీజీఆర్ఎస్ అర్జీల ద్వారా , కౌన్సిలింగ్ హాజరైన వారితో భర్తీ చేస్తామని డిసిఓ తెలిపారు.

## ఆర్వి పిఎస్ జిల్లా అధ్యక్షుడిగా మనోజ్ చౌదరి



**చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్** రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా నూతన అధ్యక్షుడిగా కరణం మనోజ్ చౌదరి రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులుగా ప్రతాప్ ను నియమించారు అని రాయలసీమ రవికుమార్ తెలిపారు. నలంద కళాశాలలో విద్యార్థి సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మనోజ్ చౌదరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వైభవంగా ఏడు శనివారాల వ్రతం

**- వివిధ పూల మాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో ప్రత్యేక అలంకరణ.**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతములు(అయిదవ వారం) ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 40 మంది మహిళలచే ఈ వ్రతమును నిర్వహించినట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్ లు వ్రతమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్చకులు వెంకటేశ్వర స్వామి వారిని వివిధ పూలమాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. 40మంది మహిళలు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ముందు పెట్టి సాంప్రదాయ పద్ధతిలో సామూహికంగా ఈ వ్రతములను నిర్వహింపజేశారు. ఇటువంటి వ్రతాలను ఆలయంలో చేపట్టడం పట్ల భక్తాదులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో శ్రావణ పౌర్ణమి పూజలు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఆలయ పురోహితులు శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వా వసు నామ సంవత్సరం శ్రావణ పౌర్ణమి శనివారం వేకువ జాము నుంచే ఆలయ పురోహితులు చక్రాల దత్తాత్రేయ శర్మ శ్రీ బాల త్రిపుర సుందరి దేవి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోక్షరణల నడుమ మధ్యాహ్నం సత్యనారాయణ వ్రతం నిర్వహించగా, బెంగుళూరు కు చెందిన ఐటీ ఉద్యోగులు, పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యనిర్వాహకులు భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కష్టపడి వైసీపీ విజయానికి దోహదపడాలి

**- సమన్వయకర్త మెట్టు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రతి కార్యకర్త పార్టీకి పట్టుకొమ్మలు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే 2029లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడాలని రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి సూచించారు. శనివారం కనేకల్ మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామం నందు రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి పర్యటించి కార్యకర్తలతో కలిసి పార్టీకి కష్టపడి పని చేయండి, కొద్దిరోజుల్లోనే స్థానిక సంస్థలు ఎలక్షన్ లు ఉంటాయి, కలిసిమెలిసిగా పనిచేసే విజయాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైసీపీ బీసీ విభాగ జిల్లా ఉపాధ్యక్షులు హల్లి నాగరాజు, మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, ఆది, సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, వేమన్న తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి దళిత వ్యతిరేక పార్టీ అని రుజువైంది...

### ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ పేర్కొన్నారు. శనివారం ఆయన పుట్టపర్తి లో మాట్లాడుతూ దళిత హక్కులు, భద్రత, గౌరవం పట్ల వైఎస్ఆర్ పార్టీకి గౌరవం లేదని, ప్రజాస్వామ్యం పేరుతో క్రూర రాజకీయాలు చేస్తోందని ప్రజలందరికీ అర్థమైందన్నారు. తిరుపతిలో భుమన కరుణాకర్ రెడ్డి అనుచరులు అనిల్ రెడ్డి, దినేష్ రెడ్డి తో పాటు మరో ముగ్గురు దళిత యువకుడిని బంధించి క్రూరంగా కొట్టారని, అమానుషంగా దాడి చేయడమే కాక అతన్ని కొడుతున్నప్పుడు వీడియోలు చిత్రీకరించి బాధిత తండ్రికి పంపి పైశాచిక ఆనందం పొందారన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా వైకాపా నాయకులు తరచు దళితులపై దాడులు చేస్తున్నారని, ఈ విషయాలపై వైయస్ జగన్మోహన్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. జగన్మోహన్ రెడ్డికి చిత్తసిద్ధి ఉంటే దళితులపై దాడి చేసిన ఆ పార్టీ నేతలను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మంగళకర కళాశాలలో 12 న జాబ్ మేళా..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 12 వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ తెలిపారు. మంగళవారం ఉదయం 9-00 గంటలకు జాగరాజుపల్లె మంగళకర డిగ్రీ కళాశాల లో దాదాపు 12 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుం దని, నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మెగా జాబ్‌మేళాలో 12 బహుళ జాతీయ కంపె నీలు పాల్గొనుచున్నాయని, వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువకు లకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూ లకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్, తీసుకొని అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా సూపర్‌స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు

### - కృష్ణసేన ఫ్యాన్స్ అధ్యక్షులు పూజారి చిన్న నాగప్ప



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్ నందు సాహసమే ఊపిరి సినీ చరిత్రను నూతన అధ్యాయము నకు తీసుకొని కొత్త కొత్త ప్రయత్నం చేసిన కీర్తిశేషులు సూపర్ స్టార్ ఘట్టమనేని సూపర్ స్టార్ కృష్ణ వారసుడు సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు అభిమాన సంఘం, కృష్ణ సేన అధ్యక్షులు చిన్న నాగప్ప ఆధ్వర్యంలో అభిమానుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అభిమానులు కేక్ ను ఏర్పాటు చేసి కృష్ణ ఫ్యాన్స్ పెద్దలు జిలేబి శీనా, తలారి ఉమాపతి, బేకరీ నటరాజు పూజారి రామచంద్ర పూజారి ఈశ్వర్ కలసి వాల్మీకి సర్కిల్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ముందర కేక్ కట్ చేశారు. తరువాత మహేష్ బాబు వీరాభిమానులు వీలాష్, నరేష్ మహేష్ నగేష్, గోపాల్ లింగ మూర్తి, నటరాజు పూజారి సంతోష్ మంజునాథ్ తదితరులు కలసి అందరికి కేకు ఒకరికి ఒకరు కేకును తినిపించి స్వీట్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహేష్ బాబు హృదయరోగంతో బాధ పడుతున్న చిన్నారులకు సుమారుగా వెయ్యి మంది పిల్లలకు గుండె ఆపరేషన్ చేయించి నాడు ఇంకా మహేష్ బాబు అనేక మైన సామజిక సేవలు చేయాలని ఆయనకు దేవుడు మంచి ఆయుషు ఆరోగ్యం మరియు అయన కుటుంబ సభ్యులకు అభిమానులకు మంచి జరగాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

## వృద్ధుడు మృతి

### నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న సిటీ స్కాన్ వద్ద నిర్లక్ష్యం - బంధువుల ఆందోళన



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సిటీ స్కాన్ వద్ద వారి నిర్లక్ష్యం కారణంగా ఓ వృద్ధుడు మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం సిటీ స్కాన్ వద్ద ఆందోళన చేశారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి చెందిన కృష్ణమూర్తి ఆచారి (72) అనే వృద్ధుడు అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేర్చారు. అతనికి తీవ్ర అనారోగ్యం కారణంగా శనివారం మధ్యాహ్నం సిటీ స్కాన్ చేయించాలని సూచించారు. దీంతో సిటీ స్కాన్ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ 45 నిమిషాల పాటు అతనిని అక్కడే ఉంచడంతో శ్వాస అందక మృతి చెందినట్లుగా వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వారి నిర్లక్ష్యం కారణంగానే వృద్ధుడు మృతి చెందినట్లుగా వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న వైద్య సిబ్బంది పోలీసులు వారిని వారించారు. ఈ సంఘటనకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తున్నట్లు వెల్లడించారు.

# వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను హత్య చేయించిన మహిళ

### - మహిళతోపాటు నిందితులు అరెస్ట్ .. రిమాండ్‌కు తరలింపు



లేపాక్షి , మేజర్ న్యూస్ : భర్త వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భార్య ప్రియుడు, వారి స్నేహితులతో కలిసి హత్య చేసిన సంఘ టనలో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు హిందూ పురం రూరల్ సీఐ జనార్ధన్, ఎస్సై నరేంద్రలు విలేకరుల సమావేశంలో తెలిపారు. మృతుడు దాదా పీర్ 11 సంవత్సరాల క్రితం పరిగి గ్రామానికి చెందిన దిల్షాద్ వివాహమైంది. త్యాగరాజు నగర్ లో నివాసం ఉంటున్నారు. స్నేహితులైన పవన్ నరసింహ లతో పార్టీలు చేసుకుంటూ చెడు తిరుగుళ్ళు తిరుగుతూ ఉండేవాళ్ళు అన్నారు. ఈ క్రమంలోనే అతని స్నేహితుడైన పవన్ కుమార్ దాదా పీర్ భార్యతో వివాహేతర సంబంధం ఏర్పరచు కున్నాడు. అయితే ఈ విషయం దాదా పీర్ కు భార్య దిల్షాద్ తోపాటు పవన్ కుమార్ ను సైతం గట్టిగా హెచ్చరించాడన్నారు. దాదా పేరును అడ్డు తొలగించుకోవాలన్నా నిర్ణయానికి వచ్చి ఈనెల 2 తేదీన మృతుడు దాదా పీర్ ఇంటి వద్ద ఉండగా పవన్ నరసింహ ఈనేతుల్లా ఆఫ్ రీతులు వెళ్లి పార్టీ ఉంది అని తీసుకెళ్లి, ఆపై హత్య చేసి పరారైనట్లు తెలిపారు. మృతుడి తల్లి రహమతున్నీసా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు హిందూపురం డిఎస్.పి ఆధ్వర్యంలో సిఐ జనార్ధన్ ఎస్ఐ నరేంద్ర లు పోలీస్ సిబ్బందితో కలిసి ముద్దాయిలను మండలంలోని మల్లిడ్డిపల్లి గ్రామ సమీపంలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హత్య కేసులో హిందూపురం కు చెందిన పవన్ కుమార్, ఆబాద్ పేట వినయ తుల్లా, బాబా అఫ్రిద్, త్యాగరాజు నగర్ కు చెందిన నరసింహులు, భార్య దిల్షాద్ ను అరెస్టు చేసి డిమాండ్కు పంపినట్లు సిఐ వెల్లడించారు.

# ఘనంగా ఏఐఎస్ఏ విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవం




మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని మడకశిర బాలికల వసతి గృహం వద్ద శనివారం ఏపీ ఎస్ఏ విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు శివకుమార్ హాజరయ్యారు. అనంతరం వారు జెండా ఆవిష్కరించారు..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ, నేడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత, ప్రజా వ్యతిరేక విధానాలకు మరియు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారని తెలిపారు. 'మరో ప్రపంచం సాధ్యమే' అనే నినాదంతో ప్రతిధ్వనిస్తున్నాయన్నారు..ఏ ఐ ఎస్ ఏ అనేది ఒక విప్లవాత్మక విద్యార్థి ఉద్యమమని, ఇది "ఒక నూతన భారతదేశం మరియు ఒక నూతన ప్రపంచం" అనే నినాదంతో దేశవ్యాప్తంగా క్యాంపస్‌లలో దృఢంగా నిలుస్తుందన్నారు.. 09 ఆగస్టు 1990లో ఏఐఎస్ఏ స్థాపన అనేది విప్లవాత్మక మరియు ప్రజాస్వామ్య విద్యార్థి ఉద్యమానికి ఒక వేదికగా ఏర్పడిందన్నారు.. విద్య మరియు ఉపాధిని ప్రాథమిక హక్కులుగా ప్రకటించడానికి ఐసా మద్దతు ఇచ్చిందన్నారు. లింగ్డో కమిటీ సిఫార్సుల పేరుతో క్యాంపస్ ప్రజాస్వామ్యం మరియు విద్యార్థుల హక్కులపై దాడిని ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలకు మరియు అమెరికన్ సామ్రాజ్యవాదానికి రాజకీయ లొంగిపోవడాన్ని వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాన్ని నడిపిందన్నారు. ఈ ఆదర్శాల కోసం మరియు రాజకీయాలను నేరపూరితం చేయడానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలోనే ఏ ఐ ఎస్ %ఖ% ప్రముఖ నాయకుడు, రెండుసార్లు జె ఎన్ యూ ఎస్ యూ అధ్యక్షుడిగా పనిచేసిన కామ్రేడ్ చంద్రశేఖర్ బీహార్‌లోని సివాన్ జిల్లాలో అమరుడయ్యాడన్నారు.. భగత్ సింగ్, అంబేద్కర్, చంద్రశేఖర్ విప్లవాత్మక వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఏ ఐ ఎస్ ఏ కట్టుబడి ఉందన్నారు.. ఈ విద్యార్థి పోరాటం ఎప్పటికీ ఆగదని జిల్లా అధ్యక్షులు శివ కుమార్ తెలిపారు.ఏ ఐ ఎస్ ఏ విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా. విద్య సమాన హక్కు , అధిక ఫీజుల, లింగ, కుల, మత వివక్షలకు వ్యతిరేకంగా స్పష్టమైన పోరాట గాథను ఐసా కొనసాగించిందని ఆయన తెలిపారు. ఈ లికార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జిల్లా నాయకురాలు, మడకశిర నియోజకవర్గ కార్యదర్శి కన్యాకుమారి, ఏఐఎస్ఏ నాయకులు చిట్టి,నిగమ్య, విజయ్,భార్గవ్, చంద్రశేఖర్ , గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### - జిల్లా సహాయ కార్యదర్శి సి .మల్లికార్జున పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల 12,13 న జరగబోవు జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సీ .మల్లికార్జున పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఆత్మకూరు మండల కార్యదర్శి బండారు శివ అధ్యక్షతన రాప్తాడు నియోజక కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మల్లికార్జున తో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ,రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రమేష్ హాజరయ్యారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ.... వందేళ్ళ సుదీర్ఘ పోరాటాల ఘన చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహాసభలను ఉద్దేశించుకుని, ఆగస్టు నెలలో అనంతపురం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కార్మికుల హక్కుల సాధనకై రాజ్యాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అన్నారు. విద్యార్థి,యువజన,రైతాంగ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మరింతగా పార్టీని బలోపేతం చేసేకోసం సీపీఐ రాష్ట్ర 28వ మహాసభల సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వేడుకలు ప్రతిబింబించేలా ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలు నగరంలో పండుగ వాతావరణం జరగనున్నట్లు తెలిపారు.. ఈ విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమంలో అనంతపురం రూరల్ మండల కార్యదర్శి నరేష్, సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఆత్మకూరు మండల కార్యదర్శి శివ, రాప్తాడు మండల కార్యదర్శి రవీంద్ర, సహాయ కార్యదర్శి చలపతి.రాప్తాడు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, శాఖ కార్యదర్శులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధరించేంతవరకు పోరాటం ఆగదు

### - త్వరలో జాతీయ రహదారుల దిగ్బంధం

### - ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదల జీవనాడి అయిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరించాలని త్వరలోనే జాతీయ రహదారుల దిగ్బంధం చేయనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప పేర్కొన్నారు. శనివారం నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ పై కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టి, పేదలకు అందాల్సిన సేవలు అందకుండా చేయడానికి ఎఫ్ సీ ఆర్ఏ నిలిపివేసిందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదల జీవన ప్రమాణాలు, ముఖ్యంగా గ్రామీణ ఎస్సీ, ఎస్టీలకు సొంత ఇల్లు నిర్మాణాలు, వారి పిల్లలకు చదువులు, వైద్యం, ఆర్థిక అందించి వారి బతుకులలో వెలుగులు నింపిందని కొనియాడారు. అలాంటి ఆర్డీటీ సంస్థను నిర్వీర్యం చేస్తే. .. దళిత సంఘాలుగా చూస్తూ ఊరుకోమని.. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ప్రజలతో కలిసి త్వరలో పెద్ద ఎత్తున భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామని, అందులో భాగంగా త్వరలో జిల్లాలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. బిజెపి ప్రజాప్రతినిధులను గ్రామాల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని, జిల్లా అధ్యక్షుల కార్యాలయాలు వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు కూడా అందజేస్తామని తెలిపారు. ఆర్ డి టి సంస్థ సేవలు యధావిధిగా కొనసాగించేంతవరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తేలేదని అక్కులప్ప హెచ్చరించారు.

## సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదినం సందర్భంగా రక్తదానం

### పలు సేవా కార్యక్రమాలు చేసిన మహేష్ బాబు ఫ్యాన్స్



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:హిందూపురం మహేష్ బాబు యూత్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ ఫరూక్ గారి ఆధ్వర్యం లో , మహేష్ బాబు ఫ్యాన్స్ సమక్షంలో సూపర్ స్టార్ మహేష్ బాబు గారి 50 వ జన్మదినం సందర్భంగా,హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఎంతోమందికి ఎన్నో రకాలుగా మహేష్ బాబు సాయం అందిస్తున్నారన్నారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న హిందూపురం మహేష్ బాబు ఫ్యాన్స్ ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దాదు, యూత్ ఫ్యాన్ ప్రెసిడెంట్ ఫరూక్, అశోక్, ఆజాద్, చందన్, బాల పాల్గొన్నారు

## ప్రేమ జంటకు రక్షణ..



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో రెండు రోజుల క్రితం అనంతపురం నగర శివారులోని కాలనీలో ఉండే యువతి,,, కియాలో ఉద్యోగిగా,పనిచేస్తున్న యువకుడిని ని గత కొన్ని రోజులుగా ప్రేమిస్తూ వివాహం చేసుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తో, తమ తల్లిదండ్రులు తమ వివాహాన్ని, ఒప్పుకోవడం లేదని మాకు రక్షణ కల్పించాలని పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు, వన్ టౌన్ సిఐ ఇది పార్టీల తల్లిదండ్రులను పిలిపించి ఇద్దరు మేజర్లని చట్టబద్ధంగా పెళ్లి చేసుకున్నారని వీరిని, అవమానించిన దాడి చేసిన,, వీరికి ఆపద కలిగిస్తే, కఠిన చర్యలు తప్పవని వారికి సర్ది చెప్పారు. ఇరు వర్గాల తల్లిదండ్రులకు సర్ది, చెప్పారు.

## ఘనంగా ప్రిన్స్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు


కదిరి, మేజర్ న్యూస్: ప్రిన్స్ మహేష్ బాబు పుట్టినరోజు ను శనివారం కదిరి పట్టణంలో ఆయన ఫ్యాన్స్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో అభి మానులు భారీ ఎత్తున నిర్వహించి శుభా కాంక్షలు తెలిపారు. అభిమానులు కదిరి గవర్నమెంట్ హాస్పి టల్ నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వ హించడం జరిగింది. 20 మంది రక్తదానం చేయడం జరిగింది. అల్లా బకాష్ మాట్లా డుతూ మహేష్ బాబు చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు ఉచితం గా చేస్తున్నారు. అన్ని అదే మార్గం లో అభి మానులు కూడా సమాజానికి ఉప యోగపడే కార్యక్ర మాలు నిర్వహిస్తు న్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

# అనంతలో టిప్పు సుల్తాన్ వారసులు

## అనంత చరిత్రకు సజీవ దర్పణం

### - నేడు ఘనంగా పుస్తకావిష్కరణ కోసం రానున్న ఏకే ఖాన్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీరంగ పట్నానికి, అనంతపురాని కి వారధిగా నిలచిన టిప్పు సుల్తాన్ వారసులు నగరంలో వందల ఏళ్ల కిందటే స్థిరపడ్డారంటే చాలా మందికి ఆ చరిత్ర సరికొత్తగా ఉంటుంది. ముఖ్యంగా ఈతరం వారికి మరింత ఆసక్తికరంగానూ ఉంటుంది. కానీ ఇది అక్షరాల వాస్తవమని సజీవ చారిత్రక సాక్ష్యాలతో రూపొందిన 'సుల్తాన్ వారసులు' పుస్తకం అనంత చరిత్రకు దర్పణంలా నిలువనుంది. జిల్లా చరిత్రలో అంతర్భాగమై, దశాబ్దాల అభివృద్ధితో మమేకమైన శతాబ్దాల కిందటి వారి జీవిత విశేషాలను తెలిపే 'సుల్తాన్ వారసులు' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం జరుగనుంది. టిప్పు సుల్తాన్ వారసులుగా ఇమాముద్దీన్, హుస్సేనీ ప్రా తొలి తరం వ్యక్తులుగా కనడితే జనాబ్ కేఎం రహంతుల్లా ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, తొలి స్వాతంత్ర్యానంతర పార్లమెంటు సభ్యునిగా బహుముఖ ప్రజ్ఞతో అనంత చరిత్రను ప్రభావితం చేసిన వ్యక్తిగా నిలచిపోయారు. వారి కుమారుడు కేఎం సఫీవుల్లా ఎనిమిది దశాబ్దాల చిరస్మరణీయ జ్ఞాపకాలకు అద్దం పట్టేలా 'సుల్తాన్ వారసులు' పుస్తకాన్ని కేయం వంశీయులు తీర్చిదిద్దారు. ఎందరో ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, గవర్నర్లు, ముఖ్యంగా మాజీ రాష్ట్రపతులతో సైతం అతి దగ్గరి




సత్సంబంధాలను నెరపిన సఫీవుల్లా జీవితాన్ని కాచివడబోసిన పుస్తకంగా ఇది సరికొత్త చరిత్రను చెపుతుంది.

ఘనమైన వారసత్వానికి తార్కాణం గా నిలిచిన 'సుల్తాన్ వారసులు' పుస్తకావిష్కరణ సభకు పలువురు ప్రముఖులు రానున్నారు. తెలంగాణ మాజీ ప్రభుత్వ సలహాదారుడు, విశ్రాంత డీజీపీ డీజీపీ ఏకే ఖాన్, ఆయన కుమారుడు కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ఐఏఎస్‌ఈ పాటూ మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, పారిశ్రామిక వేత్తలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని నిర్వాహకులు ముతవల్లీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఎం షకీల్షఫీ తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు స్థానిక బెంగళూరు రోడ్డు లోని సాక్షి కార్యాలయం సమీపంలోని ఆర్ కన్వెషన్లో జరిగే పుస్తకా విష్కరణ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## నాపై అక్రమ కేసులు బనాయించారు.

### - వైసిపి నాయకులు కట్ల బాష



హిందూపురం మేజర్ న్యూస్: - స్థానిక పట్టణానికి చెందిన వైసిపి నాయకులు కట్ల భాష ఆర్ అండ్ బి సలాం ఆక్రమించడం జరిగిందని ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కట్ల భాషా పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కట్ల భాష శనివారం తన నివాసంలో మాట్లాడుతూ తనపై అక్రమ కేసు బనాయించారని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆర్ అండ్ బి స్థలం ఆక్రమించామని సదరు ఒక ప్రైవేట్ వ్యక్తి ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, అందులో నిజా నిజాలు లేవన్నారు. అనంత పద్మ స్వామి దేవాలయానికి సంబంధించిన భూమిలోనే అందరూ ఉన్నారని, ఆర్ అండ్ బి స్థలం ఎవరు ఆక్రమించుకోలేదన్నారు. అనవసరంగా తప్పుడు కేసులు పెట్టడం జరిగిందన్నారు. దీని పై చట్టపరంగా తాము కూడా ముందుకెళ్తామని తెలిపారు.

## తిరుపతి డీఎస్పీ శ్రీరాములు ఆధ్వర్యంలో బోరు వితరణ

గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండలంలోని చిన్నమిట్ట వద్ద నిర్మాణ దశలో ఉన్నటువంటి శ్రీ చిన్నమెట్ట శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం నందు శనివారం మండల వాసి తిరుపతి డిఎస్పీ పాములూరి శ్రీరాములు ఆలయం నందు భక్తుల సౌకర్యార్థం నీరు అందించడానికి సొంత నిధులతో బోరు వేయించారు. ఆలయ కమిటీ సభ్యులు డిఎస్పి శ్రీరాములుని ఆలయంలో శాశ్వతమైన పని చేపించాలని అడగగా బోరు వేపిస్తామని ఆయన మాట ఇవ్వగా శ్రావణ శనివారం రోజున బోరు 360 అడుగులు వేయగా నీరు పుష్కలంగా పడడం జరిగింది. అడిగిన వెంటనే శాశ్వత పరిష్కారం చేసినటువంటి డిఎస్పి శ్రీరాములు కు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్ సభ్యులు సూర్య శేఖర్ రెడ్డి బుసనగారి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి బిజేపి కరపత్రాలు పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని పోతరాజుకాలవ గ్రామంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాల ను పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు.దేశ వ్యాప్తంగా రేషన్ కార్డు దారులందరికి ఉచిత బియ్యం అందిస్తున్నారని తెలియజేశారు.ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలియజేశారు.మోడీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబులేష్ యాదవ్, మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు,గుజ్జల యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో బారులు తీరిన భక్తులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శనివారం మండల వ్యాప్తంగా శ్రావణ శని వారం.. రాఖీ పౌర్ణమి సందర్భంగా భక్తులు భారీ ఎత్తున స్వామి వార్ల దర్శనానికి బారు లు తీరారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాల మేరకు వెంకటేశ్వర స్వామికి, ఆంజనేయ స్వామికి శనివారం అత్యంత ప్రీతికరమైన రోజు అనే నమ్మకంతో భక్తులు పెద్ద ఎత్తున దేవాల యాలకు తరలి రావడం జరుగు తుందని, అత్యంత పవిత్రమైన శ్రావణ మాసంలో శనివారం నాడు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వెంకటేశునికి, ఆంజనేయ స్వామి నీ దర్శించుకోవడం, స్వామివార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు, ఆకు పూజలు నిర్వ హించి తమ మొక్కలు తీర్చుకోవడం జరుగు తుందని, అలాగే హిందూ సంస్కృతి సాంప్రదాయాలలో అక్కాచెల్లెళ్ళు బంధా నికి గల ప్రాముఖ్య తను చాటే రాఖీ పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున అన్నా చెల్లెలు. అక్క, తమ్ము ళ్లు తమ కుటుంబా లతో కలిసి ఈ పవి త్రమైన రోజున స్వామి వారిని దర్శించుకొని వారి సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిం దని స్థానిక శ్రీ గణేశ హరిహర దేవాలయ పూజారి రఘునాథ్ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక దేవాలయాలలో స్వామివార్లకు ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహిం చడం జరిగిందని, భక్తులకు తీర్థప్రసా దాలు అందించడం జరిగిందన్నారు. శనివారం నాడు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శించుకుని వెళ్లడం జరిగిందన్నారు.



## మెరిట్ ఆధారంగానే అదనపు సీట్లు భర్తీ

### - అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రోళ్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలకు ప్రస్తుత విద్యా సంవత్సరానికి 5, 6,7,8,9,10 తరగతులకు అదనపు సీట్లు రాష్ట్ర గురుకుల సెక్రెటరీ , జిల్లా కలెక్టర్ చొరవతో మంజూరు చేశారని, ఈ అదనపు సీట్ల ప్రవేశాలకు 13న పాఠశాలలో కౌన్సిలింగ్ ఆధారంగా సీట్ల భర్తీ చేయనున్నట్లు కోఆర్డినేటర్ కే జయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 ,7, 9 తరగతులలో కూడా ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల మెరిట్ ఆధారంగా సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అదనపు సీట్లు ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఎస్సీ గ్రేడ్ 2,3 రిజర్వేషన్లు ఆధారంగా, 6 ,7 ,8 ,9 తరగతిలో కూడా రిజర్వేషన్ల ఆధారంగా భర్తీ చేయబడుతుందని తెలిపారు. ఐదవ తరగతిలో బ్రాగ్ సెట్ ప్రవేశ పరీక్ష మెరిట్ ఆధారంగా, 8 9 తరగతులకు పీజీఆర్ఎస్ అర్జీల ద్వారా , కౌన్సిలింగ్ హాజరైన వారితో భర్తీ చేస్తామని డిసిఓ తెలిపారు. అదనపు సీట్లు మెరిట్ ప్రకారమే భర్తీ చేయడం జరుగుతుందని, సీట్ల కోసం మధ్యవర్తులను, ఆఫీస్ లో ఉద్యోగులను, స్కూల్లో పనిచేసే వారిని ఆశ్రయించవద్దని, పూర్తిగా మెరిట్ ప్రకారమే భర్తీ చేయడం జరుగుతుందని, ఎవరు నమ్మి మోసపోవద్దని ఈ శివ జయలక్ష్మి తెలిపారు.

## అనంతలో ఘోరం

## బాలికపై అఘాయిత్యం..

### - పలుమార్లు అత్యాచారం చేసి పెళ్లి చేసుకుంటానని మోసం

### - పోలీసులకు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు

### - నయవంచక యువకుడిపై ఫోక్సో కేసు నమోదు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో నివాసం ఉంటున్న 15 సంవత్సరాల బాలిక తన పరిస్థితులు బాగోలేక వేరే వారి ఇంటిలో పనిమనిషిగా పనిచేస్తూ ఉంది ఆ ఇంటికి వస్తూపోతున్న, యువకుడు ఆ బాలికను మచిక, చేసుకుని పలుమార్లు అత్యాచారం చేసి, అఘాయిత్యానికి పాల్పడ్డాడు. పెళ్లి చేసుకుంటానని ఆశ చూపించాడు. తర్వాత ఆ బాలికకు చిత్రహింసలకు గురిచేస్తూ ప్రతిరోజు ఆనరానీ మాటలతో హింసిస్తున్నాడు. బాలిక ప్రశ్నించగా,నీకు దిక్కున చోట చెప్పుకోమని చిత్రహింసలు గురి చేశాడు. ఆవేదన వ్యక్తం చేస్తూ బాలిక తన తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పడంతో తల్లిదండ్రులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

## యస్వి డిగ్రీ కళాశాలలో

# సంస్కృత భాషాదినోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక యస్ వి డిగ్రీ కళాశాలలో సంస్కృత విభాగం ఆధ్వర్యంలో “సంస్కృత భాషా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.కళాశాల వైస్ చైర్మన్ సి. చక్రధర్ రెడ్డి దీపప్రజ్వలనం గావించి కార్యక్రమానికి స్వాగతం పలికారు. ప్రాచీన భారతీయభాష అయిన సంస్కృతం పై అవగాహన కల్పించేందుకు, ప్రోత్సహించడానికి, పునరుజ్జీవనం కల్పించేందుకు సంస్కృత భాషా దినోత్సవం జరుపుకుంటారన్నారు.ఇది కేవలం భాష మాత్రమే కాదు, గౌరవించాల్సిన సంస్కృతి .ప్రతి ఒక్కరూ సంస్కృతం పై అవగాహన కలిగి ఉండాలన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యన్.వి ప్రసాద్ మాట్లాడుతూ , ప్రపంచంలో నే అత్యంత శాస్త్రీయ భాష అయిన సంస్కృతాన్ని రక్షించి ప్రచారం చేయాలన్నారు.పండితులుగా, యోగులుగా, కవులుగా , ఋషులు గా,గొప్ప నాయకులుగా, తీర్చిదిద్దడానికి, శాస్త్రాలన్నీ సంస్కృతంలోనే జన్మించాయన్నారు. సంస్కృత శాఖాధిపతి డా.అంకె ఆదెప్ప మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృతం ఒక క్లాసికల్ భాష, మరియు “8”షెడ్యూల్ భాష అని,దేశ సాంస్కృతిక వారసత్వానికి సంస్కృతం కిటికీ లాంటిద న్నారు.నాగరికత మూలాలను అన్వేషించడం లో మరియు అర్థం చేసుకోవడం, కొనసాగించడానికి, సంస్కృతం ను సజీవంగా ఉంచాలన్నారు.అసలు తెలుగు వ్యాకరణం,హిందీ వ్యాకరణం,కూడా సంస్కృతంలోనే జన్మించింది. అన్ని శాస్త్రాలకు



మూలం సంస్కృతంలో ఉందన్నారు.సైన్స్,మ్యాథ్స్.ఫిలాసఫీ వీటన్నింటికీ మూలాలు సంస్కృత భాషలో ఉన్నాయి.కనుక ప్రతి విద్యార్థి భారతీయ విజ్ఞాన సంపదను వెలికి తీసి ముందుకు తీసుకెళ్ళేందుకు సంస్కృతాన్ని తప్పని సరిగా నేర్చుకోవాలన్నారు. సమాజహితం, దేశ హితం,విశ్వహితం కోరువారు,లోకా సమస్తా సుఖినోభవంతు అని కోరుకున్న సంస్కృత భాషను నేర్చుకోవాలన్నారు.అనంతరం సంస్కృత భాషా దినోత్సవమును పురస్కరించుకొని జరిపిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతులు వైస్ చైర్మన్ చేతులమీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హింది శాఖాదిపతి డా.శ్రీనివాసులు తెలుగు శాఖాదిపతి డా.మురళి గారు, ఏవో, శ్రీనాథ్ గారు, అధ్యాపక,అద్యాపకేతర బృందం పాల్గొన్నారు.